ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 13, ఫిబ్రవరి 2025 16 పేజీలు





## ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి శిక్షణ

8వ పేజీలో...




# స్థానిక సంస్థల సమరం వాయిదా

16 లో..

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి జిల్లాలో సన్నద్ధమైన రాజకీయ పక్షాలకు బిసి రిజర్వేషన్ల మిగిలిపోయిన కులగణన సర్వే మళ్లీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వాడివేడి తగ్గినట్లయింది. ఈ ఎన్నికల్లో గత అసెంబ్లీ పార్లమెంట్ స్థానాల్లో ఉమ్మడి జిల్లాలో సిపిఐ పొత్తుతో ఏకపక్షంగా విజయ దుందుబి మోగించిన కాంగ్రెస్ ఈసారి జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే స్థాయిలో దూకుడుగా ఉంది.అలాగే ఎన్నికల్లో అధికార పక్షానికి గట్టిపోటినిచ్చి తన బలాన్ని నిరూపించుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధమైన తరుణంలో రాష్ట్ర ప్రభుత్వంతీసుకున్న నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నికలు నెల రోజుల పాటు వాయిదా పడనున్నాయి. గత 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసిలకు గ్రామ పంచాయితీల్లో 22.78శాతం, మండల పరిషత్‌లో ఎంపిటిసి స్థానాల్లో 18.77శాతం, జెడ్పిటిసి స్థానాల్లో 17.11శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించాయి. ఈ స్సారి ఏకంగా బీసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడంతో బిసి రిజర్వేషన్ల సీట్ల సంఖ్య అత్యధిక సంఖ్యలో పెరిగే అవకాశం ఉంది.

**ఉమ్మడి జిల్లాలో 449 గ్రామ పంచాయతీలలో బిసిలకు దక్కనున్న రిజర్వేషన్లు**

**220 ఎంపిటిసి స్థానాలు, 18 జెడ్పిటిసి స్థానాలు ఖరారు అయ్యే అవకాశం**

ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయితిలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 481 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. మొత్తం ఉమ్మడి జిల్లాలో కలిపి 1070 గ్రామ పంచాయితీలు ఉండగా 42శాతం రిజిర్వేషన్లు చొప్పున 441 స్థానాలు బిసి సామాజిక వర్గాలకు కేటాయించే అవకాశంఉంది. ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయితీలకు గాను బిసిలకు 247 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 481 గ్రామ పంచాయితీలకు గాను 202 పంచాయితీలు బిసిలకు రిజర్వేషన్లు ఏర్పడనున్నాయి.జిల్లాలో గ్రామ



16 లో..

# కన్మనూర్ మొక్కలను అధికారికంగా.. విక్రయించాం

**దారిమళ్ళాయనే ప్రచారం అవాస్తవం**

**ఎండి ముందస్తు అనుమతులున్నాయి**

**ఆయిల్‌ఫెడ్ జిఎం సుధాకరరెడ్డి**

**భద్రాద్రికొత్తగూడెం-ప్రభాతవార్త ప్రతినిధి**

నారాయణ్‌పేట్ జిల్లా కన్మనూర్ నర్సరీనుంచి పామాయిల్ మొక్కలు మాయమయ్యాయని జరుగుతున్న ప్రచారాన్ని జిఎం సుధాకరరెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. ఈ అంశంమీద అనేక అనుమానాలు వస్తున్నాయనే దానిపై ప్రభాతవార్త బుధవారం అందించిన కథనం నేపథ్యంలో రిజాయిండర్ విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా వాల్యూ ఆయిల్‌కంపెనీ వారి అబ్యర్ధన మేరకు 30వేల సీడ్‌లింగ్స్‌ని అధికారికంగా విక్రయించామని, ఇందుకు వర్క్ఆర్డర్

# కాంగ్రెస్ VS బీజేపీ




**సత్తుపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మధ్య విమర్శలు ప్రతి విమర్శలతో సత్తుపల్లి లో ఇటీవల గందరగోళం నెల కొనటంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అరెస్టు దాకా వెళ్ళింది. ఈ సంఘటన మరవక ముందే తాజాగా కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య సోషల్ మీడియా లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై అన్షిత వ్యాఖ్యలతో బిజెపి వారుపోస్ట్ చేయటంతో సత్తుపల్లిలో మరల రాజకీయ దుమారం చలరేగింది.

**సత్తుపల్లిలో "ఉద్రిక్తత"**

**రంగ ప్రవేశం చేసిన పోలీసులు**



3 లో..

## అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు...

### ఎస్పి డా. శబరీష్.పి ఐపిఎస్.

### అక్రమ ఇసుక రవాణా చేస్తే వాహనాలు జప్తు...

### జీరో దందా, తప్పుడు వాహనాలతో రవాణా చేస్తే కటకటాలకే...

### పిడిపిపి యాక్ట్ మైనింగ్ యాక్ట్ చట్టాల కింద కేసులు నమోదు...





**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త:**
మన్యం ప్రాంతంలో రోజురోజుకి పెట్రేగిపోతున్న ఇసుక అక్రమ దందాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్నెర్ర చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా ఇసుక వనరులు ఉన్న ములుగు జిల్లాలో ప్రతిరోజు ఎక్కడ ఒకచోట అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు పట్టుబడుతున్న విషయం సామాజిక మాధ్యమాలలో చెక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న వాహనాలు కొన్ని అయితే, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్డగోలుగా ఇసుక దందా చేస్తున్న లారీలు పలుమార్లు జిల్లాలలో పట్టుబడి కేసుల పాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతు ములుగు జిల్లాలో కొందరు షాడో లీడర్లు జేబులు నింపుకుంటున్న వైనంపై నిఘా వర్గాలు ఆరా తీసాయని వినికిడి. ఈ అక్రమ దందా వ్యవహారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శేషికి చేరడంతో హైడ్రా తరహాలో ఇసుక అక్రమ దందాకి కూడా చెక్ పెట్టి ప్రభుత్వ ఆదాయాన్ని ఘనంగా పెంచాలని ఇసుక అక్రమార్కులపై ఉక్కు పాదం మోపనున్నారని విశ్వాసనీయ సమాచారం. ఇదే క్రమంలో జిల్లా పోలీస్ అధికారి యంత్రాంగం, మైనింగ్ అధికారులు, టీజీఎండిసి అధికారులు, రెవిన్యూ శాఖ అధికారుల సమన్వయం ఇసుక అక్రమాల కట్టడికి శ్రీకారం చుట్టారని తెలుస్తోంది. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్ ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ములుగు డి.ఎస్.పి రవీందర్, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్లో జిల్లా పోలీస్ అధికారులు ములుగు జిల్లాలోని మైనింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. ములుగు జిల్లా గోదావరి నదీ పరివాహక ప్రాంతమైనందున, ఇసుక అక్రమంగా తరలించే అవకాశాలు ఎక్కువగా ఉండటం వలన, జిల్లాలోని వాగులు, నది పరివాహక ప్రాంతాలలో ఇసుక అక్రమ తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీల



ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు శాఖ, మైనింగ్ శాఖ అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం, అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్), పిడిపిపి యాక్ట్ మైనింగ్ యాక్ట్ చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రదాన నిర్వాహకుల పేర్లను తప్పకుండా బయటకు తీసుకువచ్చి వారిపై కూడా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

## డ్రగ్స్ తో యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు..

### డ్రగ్స్ నిర్మూలనపై టీఎస్ జెయు పోరాటం అభినందనీయం..

### వరంగల్ పి సి, అంబర్ కిషోర్ , నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తనాజీ

### వరంగల్ లో ఉత్సాహంగా సాగిన 2కె రన్

**వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త:**
యువత సరదాగా డ్రగ్స్ అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచం మైదాన్ చౌరస్తా నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు , వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ లతో కలిసి జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. సరదాగా కిక్ కోసమో, థ్రిల్ కోసమో మొదలయ్యే మత్తు మందుల అలవాట్లు యువత పాలిట శాపాలుగా మారుతున్నాయన్నారు. డ్రగ్స్ విషవలయంలో చిక్కుకుంటున్న యువత భవిష్యత్ సర్వనాశనం అవుతోందన్నారు. డ్రగ్స్ వ్యసనాలను వదులుకోలేని కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని బయట పడేసేందుకు సామాజిక సంస్థలు తమవంతుగా కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా టీఎస్ జెయు చేస్తున్న కృషిని కొనియాడారు.

వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి యువత భవితవ్యాన్ని ఛిన్నాభిన్నం చేస్తోందన్నారు. దేశ అభివృద్ధికి తోడ్పడాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి వారి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని జన్మలకంటే మానవజన్మ ఎత్తడం అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు రావాలని కలలు కనాలి, వాటిని నిజం చేసుకోవడానికి అనునిత్యం కృషి చేయాలన్నారు. కానీ కొందరు డ్రగ్స్ మహమ్మారి ఊబిలో చిక్కుకోవడం తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు.

టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మన రాష్ట్రంతో పాటు ప్రపంచాన్ని గడగడలాడిస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయన్నారు . మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల మన మానసికంగా, శారీరకంగా కుంగుబాటుకు లోనవుతామని తెలిపారు. డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయని అన్నారు.

డ్రగ్స్ అలవాటు పడిన వారు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు సైతం రోడ్డున పడతాయన్న విషయం మరవరాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ నిర్మూలన కోసం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోటి మందిని చైతన్యవంతం చేయాలని లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులుగా కేవలం వార్తలు రాసేందుకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రభుత్వానికి మద్దతుగా డ్రగ్స్ వినియోగంపై టిఎస్ జెయు ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ సంస్థల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగపురి నాగరాజు, పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రావుల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు, గంగరాజు, లింగబత్తిని కృష్ణ, ఈద శ్రీనాథ్, శ్రీహరి నీరుటి శ్రీహరి, భాగ్యరాజు, కోశాధికారి బత్తుల సత్యం, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.





## పంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**
జిల్లా కలెక్టర్ ములుగు గారి ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా పంచాయతీ అధికారి గారి ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోయే గ్రామపంచాయతీ ఎన్నికల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికల కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్ తెలిపారు. మంగళవారం ములుగు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి మొదటి దశ లో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం , పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం మరియు రెండవ దశలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అనంతరం ఉపసర్పంచ్ రాష్ట్ర ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాస్థాయి ట్రైనర్స్ తెలియజేసిన అంశాలను సంపూర్ణ అవగాహన చేసుకుని నామినేషన్ల స్వీకరణ సందర్భంలో మరియు నామినేషన్ల పరిశీలన సందర్భంలో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన సందర్భంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించడం, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం, ఎన్నికల ఫలితాల అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక తదితర విషయాలను ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా నిర్వహించారని గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ మరియు సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీడీఓ రామకృష్ణ, మల్లంపల్లి ఎంపీడీఓ రహీముద్దీన్,, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు శిరుప సతీష్ కుమార్, ఎండి హమీద్, డి సూర్యనారాయణ ,ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎం శ్రీకాంత్, ఎల్ రమేష్, ఎం మధు, టి రాజేష్, ఏ రవీందర్, పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి- ఏసిపి



**దుగ్గొండి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**
వాహనదారులు, పాదచారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఏసిపి కిరణ్కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బుధవారం దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం, నల్లబెల్లి, నర్సంపేట, చెన్నారావుపేట సీఐలతో సమావేశం నిర్వహించారు. మార్చి 14న జరుగనున్న కొమ్మాల జాతర సందర్భంగా ముందస్తుగా పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమ్మాల జాతర ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా వరంగల్ నర్సంపేట రహదారి గిర్నిబావి జాతరలో కొమ్మాల జాతరప్రభబండ్ల ఊరేగింపులో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ను ఏవిధంగా అదుపు చేయాలని డైవర్షన్ రూట్ల గురించి దుగ్గొండి, చాపలబండరోడ్డులలో చెక్పోస్టుల ఏర్పాటు చేయుట గూర్చి అవగాహన పరిచి సూచనలు ఇచ్చారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్, కాలేజి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు సాయిరమణ, శ్రీనివాస్, రమణకుమార్, ఎస్ఐలు, నీలోజు వెంకటేశ్వర్లు, గోవర్ధన్, రఘుపతి, రాకేష్రెడ్డి, మహేందర్, అరుణ్కుమార్లు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్... వర్సెస్....బిజెపి

## సత్తుపల్లిలో "ఉద్రిక్తత " రంగ ప్రవేశం చేసిన పోలీసులు





సత్తుపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అధికార కాంగ్రెస్ పార్టీ భారతీయ జనతా పార్టీల మధ్య సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుల వల్ల ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర వివాదం నెల కొనటంతో సత్తుపల్లిలో బుధవారం ఉద్రిక్త ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ఒక దశలో ఈ రెండు పార్టీల కార్యకర్తల మధ్య మాటల యుద్ధంతో ఘర్షణ వాతావరణం నెలకొని ఉండటంతో ఏమి జరుగుతుందని చుట్టుపక్కల ప్రజలు సైతం ఆశ్చర్యాన్ని గురయ్యారు. వివరాల్లోకెళ్తే ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ మీద బిజెపి పార్టీకి చెందిన వారు సోషల్ మీడియాలో అనుచితంగా పోస్టు పెట్టటాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొందరు అసహానికి గురై ఎన్టీఆర్ నగర్లో బిజెపి పార్టీ కార్యాలయంలో ఉన్న ఆ పార్టీ కార్యకర్తల తో ఘర్షణకు దిగారని ఆ పార్టీ నాయకులు నంబూరు రామలింగేశ్వర రావు పాలకొల్లు శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో విషయం తెలుసుకున్న సత్తుపల్లి సిఐటి కిరణ్ తన సిబ్బందితో బిజెపి కార్యాలయం వద్దకెళ్లి కాంగ్రెస్ బిజెపి కార్యకర్తలు లను సముదాయించి గొడవలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఇటీవల సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మధ్య ఒకరిపై ఒకరు పత్రికల ద్వారా విమర్శలుచేసుకోవడంతో ఈ వివాదం ఎటు దారితీస్తుందోనని పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు పార్టీల వారిని అరెస్టులు చేసి స్టేషన్లోకి తీసుకురావడం జరిగింది. ఈ సంఘటన విషయం మరవక ముందు మరలా బిజెపి పార్టీ వారు కాంగ్రెస్ వారు పార్టీల మధ్య సోషల్ మీడియాలో పోస్టుల వివాదం ప్రవారం పేరుతో ఈ రెండు పార్టీల మధ్య వివాదం చోటుచేసుకుంది. పోలీసులు ముందస్తుగా కొందరిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

# ప్రజలకు సౌకర్యార్థం బస్టాండ్‌లో ఉండాలి



వైరా,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:

వైరా బస్టాండ్‌ను బుధవారం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పరిశీలించారు. వైరా బస్టాండ్ రాష్ట్రీయ రహదారి ప్రక్కనే ఉండటంతో బస్టాండ్‌కు నాలుగువైపులా దారులు ఉన్నాయి. ఆర్‌టిసి అధికారులు తూర్పు రెండు గేట్లు మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్సులో వాహనాలు తిరగడానికి తీవ్ర సౌకర్యంగా ఉందని, స్థానికులు అఖిలపక్షం ఆధ్వర్యంలో బస్టాండ్‌లో ధర్నాలు చేశారు. అయినప్పటికీ దారులు తీయకపోవడంతో స్వయంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ బుధవారం బస్టాండ్‌ని పరిశీలించి ఆర్‌టిసి ఆర్‌ఎంతో మాట్లాడి మూసివేసిన దారులు తీసివేయాలని, ప్రజలకు ప్రయాణికులకు వాహనదారులకు, బస్టాండ్ సౌకర్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రథమ మహాసభను జయప్రదం చేయండి...



కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మార్చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నారనిటీయుసీఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్ అన్నారు.కామేపల్లి మండలం పొన్నెకల్‌లో మహాసభ విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు.మండల పరిధిలోని పండితాపురం, బర్లగూడెం, పొన్నెకల్లు, గోవిందాల, లింగాల, మద్దులపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయితీ భవన నిర్మాణ కార్మికులను కలిసి కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలు,కార్మిక హక్కులు పాలకులు, ప్రభుత్వాలు ఇచ్చినవి కావని కార్మిక వర్గం దశాబ్దకాలం పాటు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న చరిత్ర కార్మిక వర్గానికి ఉన్నదని అన్నారు.టీయుసీఐ ప్రథమ మహాసభను కారేపల్లి మండల కేంద్రంలో ఈనెల 16న నిర్వహిస్తున్నందున మండలంలోని కార్మికవర్గం పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో పివైఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ రాకేష్, గ్రామ పంచాయితీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు గద్దల రమేష్, నాగార్జున్, నూకల రమేష్, దేవా, బాధ్య, నాగభూషణం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యవసాయ కార్మికుడికి రోజుకు రూ.600లు ఇవ్వాలి...

కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికలలో రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో అనేక హామీలు చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు తుంగలో తొక్కుతుందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐపికెఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హన్మంతరావు దుయ్యబట్టారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఏఐపికేఎంఎస్ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశం అధ్యక్షుడు కూరాకుల నర్సయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది.తిమ్మిడి హన్మంతరావు పాల్గొని మాట్లాడుతూ.... రైతు భరోసా,రుణమాఫీ కానీ వారందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని, రైతు కూలీలకు 3ఎకరాల లోపు ఉన్న ప్రతి కార్మికునికి రూ.12వేలు,

ఉపాధి కూలీలకు రోజుకు రూ.600లు అమలు చేయాలన్నారు.కౌలు రైతులకు రైతు భరోసాని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐపికేఎంఎస్ ఖమ్మం జిల్లా నాయకురాలు ఆవుల మంగతాయి, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కేలోతు పాపారావు, చల్ల రాజు, భూక్యా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో న్యూఎరా న్యూలిటిల్ ఫ్లవర్ ఫౌండేషన్ విద్యార్థుల ప్రభంజనం



వైరా,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఏ వారు జాతీయస్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2025వ సంవత్సరానికి గాను ఫిబ్రవరి11వ తేదిన ప్రకటించిన మొదటి సేషన్ ఫలితాల్లోన్యూలిటిల్ ఫ్లవర్ ఫౌండేషన్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను కనబరిచి విజయ దుందుభి మ్రోగించారు. 2025వ సంవత్సరానికి గాను 36మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ వ్రాయగా అందులో 19మంది స్కాలర్స్ అయి జేఈఈ అడ్వాన్స్ వ్రాయడానికి అర్హత సాధించారు. 90% పైగా సాధించిన వారు 9మంది విద్యార్థులు, ఇందుకు కళాశాల కరస్పాండెంట్ పి.భూమేష్‌రావు,డైరెక్టర్ కుర్రా సుమన్ ఓ ప్రకటనలో తెలియజేసూనత విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల్లో పూరుకొండ కుశల్, మైలవరపు నాగయశ్వంత్, టి.గణేష్‌సాయి, డి.నికిల్, కొత్తూరు ధాన్యదీప్, పి.యశస్విని, గుడిపూడి రాహుల్, కె.దీక్షిత, బోజెడ్ల తేజశ్రీ, మదుపల్లి ఉమేష్‌చంద్ర, రాయల భానుతేజ, గోనె రమ్య, భూక్యా కళ్యాణి, దారావత్ సంతోష్,దాసరి సంపత్‌కుమార్, బానోతు అబి తదితరులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ వైరా డివిజన్‌లోనే కాకుండా ఖమ్మం జిల్లా స్థాయిలోనే గొప్ప ఫలితాలు సాధించినందుకు గర్వం ఉందని, 6వ తరగతి నుండి పదో తరగతి వరకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో తాము ఇచ్చినటువంటి ఐఐటి ఫౌండేషన్‌ను అందుకొని ఈరోజు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు మా విద్యాసంస్థలకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై దాడి చేసి చోరీకి పాల్పడ్డ దొంగలు

## 18తులాల బంగారం చోరీ





వైరా,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ సుందరయ్యనగర్‌లో శీలం యుగంధర్‌రెడ్డి నివాసంలో పట్టపగలు ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై దొంగలు దాడి చేసి చోరీకి పాల్పడ్డారు. కారులో వచ్చిన నలుగురు యువకులు ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు వెంకట్రావమ్మ(65) సర్వే పేరుతో వివరాలు అడుగుతూ ఇద్దరు యువకులు ఆమె చేతులు కాళ్ళు కట్టేసి అరవకుండ మూతికి స్టిక్కర్ వేసి దొంగలు చోరీకి పాల్పడ్డారు. అనంతరం ఇంట్లో బీరువాలో దాచి ఉంచి రూ.15లక్షలు విలువైన 18 తులాల బంగారు నగలు చోరీ చేసి కారులో పరారయ్యారని బాధితురాలు తెలిపింది. కుమారుడు శీలం యుగంధర్‌రెడ్డి ఉద్యోగరీత్యా కొత్తగూడెం వెళ్లాడు. కోడలు ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని ఆసరా చేసుకున్న దొంగలు సర్వే పేరుతో వివరాలు అడుగుతూ ఆమెపై దాడికి పాల్పడ్డారు. మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చిన కోడలకు చోరీ సంఘటన తెలుసుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని ఏసిపి రెహమాన్ సిఐ సాగర్, ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు.






# భద్రాద్రి దేవస్థానంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బుధవారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్.రమాదేవి మాట్లాడుతూ ... పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా భక్తులు తాపానికి గురై స్పృహకోల్పోయే పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నందున ముందుగా జాగ్రత్తగా భక్తులు ఉపశమనం చెందేలా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, అర్చకులు, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయపూడి కళ్యాణ్ కుమార్‌కు ఎమ్మెల్యే డా.తెల్లం ఘననివాళి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి గ్రామంకు చెందిన రాయపూడి యేసురత్నం కుమారుడు రాయపూడి కళ్యాణ్ కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని కళ్యాణ్‌కుమార్ చిత్రపటానికి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు తన సంతాప సానుభూతిని వ్యక్త పరిచి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ రమేష్‌ను కలిసిన బీసీ ఐక్యవేదిక నాయకులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బరపాటి రమేష్‌ను బుధవారం బీసీ ఐక్యవేదిక సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... బరపాటి రమేష్ సీఐగా మెరుగైన సేవలు అందించి ఆ హోదాకు వన్నె తీసుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బొలిశెట్టి రంగారావు, కో.కన్వీనర్ తాళ్ల రవికుమార్, అనుగోజు నరసింహ చారి,బండారి నాగేశ్వరరావు, మేకల మల్లు యాదవ్,కోపనాతి శాంతారావు, చల్లంగి దత్తాత్రేయ, జంగిలి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బరిలో నిలవనున్న జీఎస్‌పీ

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల కేంద్రంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గోండ్వానా సంక్షేమ పరిషత్ బరిలో ఉంటుందని స్పష్టం చేశారు.స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్ల గడుస్తున్నా ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసుల జీవన విధాన శైలి అభివృద్ధి ఏమాత్రం మెరుగుపడలేదని, ఆదివాసీలు ఓట్లు వేసి చట్టసభల్లోకి ప్రజాప్రతినిధులను పంపిస్తున్నా ఆదివాసీలకు ఈ 76 ఏళ్ల కాలంలో ఒరిగింది ఏమీ లేదని, అందువలన స్థానిక సంస్థల ఎన్నికలలో గోండ్వానా సంక్షేమ పరిషత్ తరపున అభ్యర్థులు బరిలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఆర్గనైజేషన్ జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్ప ప్రకాష్, బీరబోయిన శేఖర్, తోలం రామకృష్ణ, కారం రాజశేఖర్, శరెం సాయి కిరణ్ పాల్గొన్నారు.

# లారీ,ద్విచక్ర వాహనం ఢీ ఒకరి మృతి

చర్ల, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :



లారీ, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చర్ల మండలంలో జరిగింది. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం మండలం జె.డి.వీరభద్రారం గ్రామానికి చెందిన కొమరం రాంబాబు(46) బుధవారం స్నేహితుడితో కలిసి తన ద్విచక్ర వాహనంపై చర్ల మండలంలో తన బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి హాజరై తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో మండల పరిధిలోని గోగుబాక మూలమలుపు వద్ద భద్రాచలం నుండి చర్ల వైపు వస్తున్న టీజీ 04 టి 1818 అనే నెంబర్ గల లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో కొమరం రాంబాబు రెండు కాళ్లు తెగిపడడంతోపాటు అక్కడికక్కడే మృతి చెందాడు.అతనితో ప్రయాణిస్తున్న మరో యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి.విషయం తెలిసిన వెంటనే చర్ల సీఐ రాజు వర్మ నేతృత్వంలో ఎస్సైలు ఆర్. నర్సిరెడ్డి, పి. కేశవ్ ఆధ్వర్యంలో చర్ల పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకొని, ప్రమాదంలో మృతి చెందిన కొమరం రాంబాబు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుని బంధువులు సంఘటన ప్రాంతానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తంరెడ్డి గెలిపించండి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచల పట్టణంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ నివాసంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నియోజకవర్గ కన్వీనర్ మునిశెట్టి రామ్మోహన్ రావు అధ్యక్షతన ఎన్నికల సన్నహాక సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి హాజరైన నియోజకవర్గ ప్రభారి నరోత్తం రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయ సమస్యల పట్ల విశాల అవగాహన ఉన్న, మాజీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులుగా ఎంతో అనుభవం, ఉపాధ్యాయులకు ఎప్పుడు ఎల్లవేళలా అందుబాటులో ఉండే పులి సర్వోత్తమ్ రెడ్డి ఓటు వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో సమావేశంలో చర్ల మండల అధ్యక్షులు నోపా రమేష్, వెంకటాపురం మండల అధ్యక్షులు రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి విజయ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ సునీల్, వాజేడు మండల అధ్యక్షులు జగపతిబాబు, దుమ్ముగూడెం సీనియర్ నాయకులు కారం చిన్నయ్య, ఆప్కా శీను, కొరుసు గంగరాజు, భద్రాచలం సీనియర్ నాయకులు అవుల సుబ్బారావు, చెల్లుబోయిన వెంకన్న, ఓబిసి జిల్లా నాయకులు పీసీ కేశవ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు..

# మీసేవా నిర్వహకులు ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

## -జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి

మహబూబాబాద్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:



జిల్లాలోని మీసేవా నిర్వహకులు ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా సేవలు అందించాలని జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సెంటర్‌కు వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా వారి పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా పెన్షన్‌కు సంబంధించి సర్వీస్ యుడిఐడి గురించి డిపిఎం పెన్షన్‌లపై శంకర్, డిఎం టిజిటిఎస్ రఘుపతి, టిఎస్ ఆన్‌లైన్ దుర్గం రాకేష్‌లు నిర్వహకులకు శిక్షణ ఇచ్చారు. మీసేవా నిర్వహకులకు ప్రతి నెల సమావేశం నిర్వహించడం జరుగుతుందని అందులో మీసేవా టెక్నికల్ ఇష్యూస్, మీసేవా సర్వీస్‌లపై చర్చించడం జరుగుతుందని నిర్వహకులు విధిగా సమావేశానికి హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ ప్రశాంత్, మీసేవా నిర్వహకులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా కట్టడికై చెక్‌పోస్ట్ ఏర్పాటు

## -మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య

కురవి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:




మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేసేందుకు జంగిలిగొండ/నెరడ ఎక్స్‌రోడ్ వద్ద కురవి, మహబూబాబాద్ పోలీస్‌ల ఆధ్వర్యంలో సంయుక్తగా చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చెక్‌పోస్ట్ వద్ద పోలీస్ వారితో పాటు రెవెన్యూ, మైనింగ్ అధికారులు 24గంటలు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వాహనాల జప్తుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురవి ఎస్సై గండ్రాతి సతీష్, మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక, ఎస్సై నరేష్‌లు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు ఐక్యత వర్ధిల్లాలి

## -సంఘం మండల అధ్యక్షుడు పూర్ణచందర్

బయ్యారం,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:

సమగ్ర కులగణనలో మున్నూరుకాపులకు సర్కారు తీవ్ర అన్యాయం చేసిందని ఉద్దేశ్య పూర్వకంగానే తమ జనాభాను తక్కువగా చూపించిందని మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కలకోటి పూర్ణచందర్ ఆరోపించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 17,23తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బ య్యారం మండలంలోని మున్నూరుకాపు కులస్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 2014లో తమ జనాభా 27లక్షలు ఉంటే తాజా కులగణనలో 13లక్షలే ఉన్నట్లు లెక్కలు చూపారని మండిపడ్డారు. ప్రస్తుతం తమ జనాభా 40లక్షలకు పైగా ఉంటుందని, బిసి సమగ్ర కులగణన రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు.



## కోలిండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సింగరేణి ఆతిథ్యం

**- ఈ నెల 22, 23 తేదీల్లో కోలిండియా అథ్లెటిక్స్ స్థాయి పోటీలు**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించి సూచనలు చేసిన జీఎం పర్సనల్ కవితా నాయుడు**



*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 22, 23వ తారీఖులలో జరిగే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్(మహిళా అండ్ పురుషుల) పోటీల నిర్వహణపై బుధవారమున సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు కార్పొరేట్ ఏరియా ఈ అండ్ ఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్(మహిళా, పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహిస్తుంది అని, ఈ పోటీలకు కోల్ ఇండియా పరిధిలోని లోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్లు తలపడుతాయని, కావున ఈ అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత కార్పొరేట్ ఏరియా ఈ అండ్ ఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులకు సూచించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో పాల్గొనే 10 బొగ్గు సంస్థల అథ్లెటిక్ క్రీడకారులు పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసి ఈ అథ్లెటిక్స్ పోటీలను విజయవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం, తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం (ఈ అండ్ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, ఏసిఎంఓ కే.నాగరాజు, ఎస్ఓటు జిఎం (సెక్యూరిటీ) జే. వేణు మాధవ్, ఎస్ఈ(ఈ ఎం) రామశేషయ్య, మేనేజర్(ఫారెస్ట్రి) ఆర్.బి. డేవిడ్ అభిలాష్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణలు పాల్గొన్నారు.

### ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయింపు కోసం కౌన్సిలింగ్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం బుధవారం



కొత్తగూడెం ఏరియాలోని ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 84 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకున్న గా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ ను కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 84 దరఖాస్తులకు గాను 39 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 07 మంది కౌన్సిలింగ్‌కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు. 38 మంది కౌన్సిలింగ్‌కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ ఎస్ ఓ టు జిఎం ఎం. వెంకటేశ్వర రావుతో పాటు కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ లక్ష్మణమూర్తి, ఇంచార్జ్ సివిల్ డిపార్ట్మెంట్ రాజారామ్, సీనియర్ పిఓ ఎం.మురళి, జి సంఘమిత్ర, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## జేబీపీ జిల్లా అధ్యక్షులుగా గంధం మల్లికార్జున రావు నియామకం

**- ప్రకటించిన రాష్ట్ర కార్యనిర్వహాక అధ్యక్షులు యెర్రా కామేష్**



*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*

జైభీమ్‌రావు భారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆదేశాలు మేరకు కొత్తగూడెం పట్టణం గాజుల రాజం బస్తీకి చెందిన గంధం మల్లికార్జునరావును ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహాక అధ్యక్షులు యెర్రా కామేష్ నియమించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... ఎవరైతే దెబ్బలు తింటారో వాళ్లే కేకలు వెయ్యాలని చెప్పిన మహాత్మ జ్యోతిబా ఫూలే వ్యాఖ్యలను బహుజనులు ఆదర్శంగా తీసుకొని, సమానత్వం కోసం, తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడాలని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు మాట్లాడుతూ... త్వరలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి జిల్లా కమిటీ నిర్మాణం చేసి తద్వారా పోలింగ్ బూత్ స్థాయి వరకు కమిటీ లు ఏర్పాటు చేస్తానని,పార్టీ బలోపేతం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యపరిచి వారిని మమేకం చేసి ప్రజా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. సమతా సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. బహుజనులు నూతన రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు. భీమ్ రావు అంబేద్కర్ గారి ఆలోచన విధానమే బహుజనులకు రక్షణ అని తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కు, రాష్ట్ర కార్యనిర్వహాక అధ్యక్షులు యెర్రా కామేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు.గంధం మల్లికార్జున రావు నియామకం పట్ల నాగుల రవికుమార్,వంగా రవిశంకర్,హరికృష్ణ,పూణెం మురళి తదితరులు అభినందనలు తెలిపారు.

## 20న చలో హైదరాబాద్



*ఆళ్లపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 వాగ్దానాలను ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తారీఖున హైదరాబాదులో నిర్వహించే భారీ నిరసన ప్రదర్శనకు అధిక సంఖ్యలో ప్రజలు రావాలని సిపిఐ ఎమ్మెల్యే నాయకులు కొక్కు సారంగా పాణి బట్టు ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో లక్ష్మీపురం ఇప్పనపల్లిలో నిర్వహించిన ప్రచార గ్రూప్ సమావేశంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ఇచ్చిన 420 వాగ్దానాలు 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు రేషన్ కార్డులు మంజూరు చేయాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని భూమి పట్టాలు మార్పిడి కోసం ధరణి తొలగించి యధావిధిగా పాత పద్ధతిలో కొనసాగించాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 20న చలో హైదరాబాద్ నిరసన ప్రదర్శనను భారీ ఎత్తున కదిలి జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సు గోపాల్ బత్తిని సత్యం మండల నాయకులు లక్ష్మణ్ మంగ బక్కయ్య రామారావు బోజ్జన్న బాబు అప్పారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### జిల్లా మహాసభను విజయవంతం చేయండి,

*గుండాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.*

నేడు మండల కేంద్రంలో జరుగు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా సమావేశం విజయవంతం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాకపోయిన చంద్రయ్య దొర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు...ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కమిటి హాజరు అవుతుంది.జిల్లా, డివిజన్,అన్ని మండలలా కార్యవర్గ సభ్యులు హాజరు అయ్యి విజయవంతం చేయాలి. భవిష్యత్ ఉద్యమ కార్య చరణ రూపొందించాలి అని జిల్లా అధ్యక్షులు వి సి దొర కోరారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఎన్నికల అధికారులకు శిక్షణా తగరతులు





*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా పరిషత్ , మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల 2వ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు ఆర్వో, ఏఆర్వోలకు బుధవారం ఐడీవోసీ కార్యాలయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) డి.వేణుగోపాల్ ప్రారంభించారు. జిల్లా ఎన్నికల శిక్షణా తరగతుల నోడల్ అధికారి బి. శ్రీరామ్ పర్యవేక్షణ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా స్వీకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన ఎన్నికల నిర్వహణ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎటువంటి వర్గ విభేదాలకు, పక్షపాత ధోరణికి తావివ్వకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను విజయవంతముగా పూర్తిచేయాలని సూచించారు. శిక్షణలో పాల్గొన్న 208 మంది ఆర్. ఓ, ఎ.ఆర్.ఓలకు హైదరాబాద్‌లో శిక్షణ పొందివచ్చిన 10 మంది మాస్టర్ ట్రైనీస్ అంశాల వారీగా ఎన్నికల విధివిధానాలను, మార్గదర్శకాలను వివరించారు..

## నేటి నుంచి గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులు

**- జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి తెలిపారు. జిల్లాలో రెండవ విడత సాధారణ ఎన్నికలు సర్పంచి మరియు వార్డ్ గ్రామపంచాయతీల ఎన్నికకు సంబంధించి పోలింగ్ లో పాల్గొనే రిటర్నింగ్ అధికారులు మరియు సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు, ఎన్నికల నియామావళిని అనుసరించి మొదటి విడత శిక్షణా తరగతులు ఈ నెల 13వ తేదీ కొత్తగూడెంలోని జడ్పీహెచ్ఎస్ ఆనంద ఖని మార్వాడి క్యాంప్ నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో రిటర్నింగ్ అధికారులు మరియు సహాయ రిటర్నింగ్ అధికారులు 350 మంది మరియు ఎంవోటీలు 46 మంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు.

### టీపీహెచ్‌డీఏ జిల్లాస్థాయి విస్తృత సమావేశం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*



తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ (టీపీహెచ్‌డీఏ) భద్రాద్రి కొత్తగూడెం యూనిట్ డిస్టిక్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సమస్యలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్‌కు జిల్లా కమిటీ సభ్యులు రాతపూర్వకంగా అందజేయడం జరిగింది. ఈ సమస్యల పరిష్కారానికి డిఎంహెచ్ఓ గారు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశం నందు టీపీహెచ్‌డీఏ భద్రాద్రి కొత్తగూడెం యూనిట్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ బాలాజీ నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ శివ కుమార్, ట్రెజరర్ డాక్టర్ మురళి కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రియాంక, డాక్టర్ స్పందన,ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ మధువరన్ తదితరులు పాల్గొన్నారు

## టియుసిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



*ములకలపల్లి, పిబ్రవరి 12 ప్రభాతవార్త:*
ఈనెల 16న కొత్తగూడెంలో జరిగే టియుసిఐ జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు నూపా భాస్కర్ కోరారు. బుధవారం మండలంలోని మూకమామిడిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముందుగా హమాలీ కార్మికులతో కరపత్రాలతో ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను టియుసిఐ ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ఉద్యమిసు ందని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేసి కార్మిక హక్కులపై దాడి చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోర్స రామకృష్ణ, శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, పాయం ముత్తయ్య, పి నాగేశ్వరావు, ఐలయ్య, కామేష్, ఆంజనేయులు, వినోద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భగనులను ఆకస్మిక తనిఖీ చేసిన సీఎండీ



*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, డైరెక్టర్ ఆపరేషన్ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7, ఆర్కేఎన్టీ, ఆర్కే 6, ఆర్కే 5, ఎస్ఆర్పీ సీహెచ్పీ, ఎస్ఆర్పీ వోసీ గనులలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ తమ కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయము పెంచాలని సూచించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే ఆర్కే 7, ఆర్కేఎన్టీ, ఆర్కే 6, ఆర్కే 5, ఎస్ఆర్పీ సీహెచ్పీ, ఎస్ఆర్పీ వోసీ గనులలో పనిచేస్తున్న సూపర్వైజర్లు, మైనింగ్ సిబ్బంది, కోల్ కట్టర్, సపోర్ట్ మెన్ వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులతో చైర్మన్ మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న సందర్భంగా వారికి కావలసిన అన్ని ఏర్పాట్లను సంస్థ చేస్తుందని, అలాగే మహిళా ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకతకు కృషి చేయాలని, వారు వివిధ కేటగిరీల ఉద్యోగాలను చేస్తూ ఉండాలని, భూగర్భంలో కూడా దిగి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకు తోడ్పడాలని సూచించారు. సంస్థలో చేరిన మహిళలకు ఈపీ ఆపరేటర్లుగా వెళ్లడానికి అవకాశం ఉందని దానిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. భూగర్భ గనిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తిపాదకత దిశగా పని చేయాలనీ, ఆర్కేఎన్టీ గని భూగర్భ గనిలో దిగి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడటం జరిగింది. అలాగే గని యొక్క ప్లాను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జనరల్ మేనేజర్ టి.శ్రీనివాస్, ఎస్వోటు జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ కె రాజేందర్, ఆర్కే 5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, డిజిఎం పర్సనల్ పి. అరవింద రావు, ఆర్కేఎన్టీ మేనేజర్ స్వామి రాజు, సీహెచ్పీ ఇన్చార్జి డిజిఎం చంద్ర లింగం, ఆర్కే 7 మేనేజర్ తిరుపతి, ఆర్కే 6 మేనేజర్ తిరుపతి, ఆర్కే 5 మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, సీనియర్ పీవో పి. కాంతారావు, గుర్తింపు సంఘం యూనియన్ నాయకులు ముష్క సమ్మయ్య, వీరభద్రయ్య, వివిధ గనుల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ విగ్రహ ప్రతిష్టాపక మహోత్సవం



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
పాత పాల్వంచలోని చింతలచెర్వు కట్ట పై వున్నా శ్రీకనకదుర్గమ్మ దేవాలయంలో విగ్రహా ప్రతిష్ట జరిగి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మొదటి వార్షికోత్సవ పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కోండం వెంకన్న, నిర్వాహకులు చల్లా లక్ష్మీనారాయణ, అక్కల సీతారామయ్య, గండమల్ల రాజయ్య, గంగుల చంద్రశేఖర్, దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో పొట్లపువ్వు హరిప్రియకు బంగారుపతకం



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో బీఎస్సీ మూడవ సంవత్సరం చదువుతున్న పొట్లపువ్వు హరిప్రియ మంగళవారం నాడు సికింద్రా బాద్ లో జరిగిన ఎనిమిదవ ఎలైట్ ఉమెన్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో 5760 కేజీల విభాగంలో విన్నర్ గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు.. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా హరిప్రియను చూసి మోటివేట్ కావాలని అదేవిధంగా ఆమె తర్వాత జరిగేటువంటి జాతీయ స్థాయి పోటీల్లో కూడా ప్రథస్థానంలో నిలవాలని కోరుకుంటున్నానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ పిడి పొట్ల పువ్వు శ్రీనివాసరావు జె మాధవి డాక్టర్ బి అరుణకుమారి డాక్టర్ కొండలరావు డి రమేష్ డాక్టర్ వేముల కామేశ్వరరావు విజయ్ ప్రసాద్ డాక్టర్ శెట్టి స్వరూప రాణి పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి విమల దీపిక హారిక కరీమ రమేష్ పవన్ కరుణాకర్ భాను ప్రవీణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*



పాత పాల్వంచ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ..ఈ కళ్యాణానికి మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు దంపతులు తనయుడు వనమా రామకృష్ణ దంపతులు, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ గారి దంపతులు, ముత్యాల రమణమూర్తి గారి దంపతులు, మరియు భక్తులు మరియు గ్రామ ప్రజలు హాజరై ఈ కళ్యాణాన్ని కన్నుల పండుగ జరిపించినారు..స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు..




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## 1104 యూనియన్ 75 వసంతాల వేడుక - పాల్వంచలో ఘనంగా బైక్ ర్యాలీ



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
టీఈఈ 1104 యూనియన్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలను 1104 యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేటీపీఎస్ కాంప్లెక్స్‌లోని 1104 యూనియన్ ఆఫీస్‌లో వేడుకలను నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కేటీపీఎస్ పాండురంగాపురం సెంటర్ నుంచి ఉద్యోగులు ర్యాలీగా బయల్దేరి యూనియన్ ఆఫీస్ విద్దకు వచ్చి రాష్ట్ర కార్యనిర్వాహక అద్యక్షుడు సంగం సుదీర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కేశబోయిన కోటేశ్వరరావు, రెండు రీజియన్ల ఉద్యోగులు, ఆర్టిజన్లు, మహిళా ఉద్యోగులు, రెండు రీజియన్ల నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా ఛండీహోమం



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని జగన్నాథపురంలో ఉన్న కనకదుర్గ దేవస్థానం ఛండీహోమం దేవస్థాన ఆవరణలో యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాలను దేవాలయం నుంచి యాగశాలకు తీసుకొచ్చి మండపారాధన, గణపతి పూజలు జ రిపి అనంతరం ఛండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 15 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516 రుసుము చెల్లించి ఛండీహోమంలో పాల్గొన్నారు. ఛండీహోమం అనంతరం అర్చకులు, వేద పండితులు ఛండీహోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

## కార్మికులకు పాత వేతనాలు చెల్లించాలి...

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
లక్ష్మీదేవిపల్లి మండలంలో గత పది రోజులు సమ్మె చేసిన ఆరు పంచాయితీ కార్మికుల జీతాలు చెల్లించే విషయంలో మొన్న జరిగిన కలక్టరేట్ ధర్నా అన్నతరం జిల్లా పంచాయతీ అధికారి రాష్ట్ర కమిషనర్‌కి రాతపూర్వకంగా జీతాల విషయంలో తెలియజేస్తున్నామని చెప్పిన వెంటనే జిల్లా ప్రతినిధి బృందం హైదరాబాదులో ఉన్న రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌ని సీఐటీయూ ప్రతినిధి బృందం కలిసి పాత వేతనాలు చెల్లించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బుధవారం హైదరాబాదులో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ని కలిసినట్లు జిల్లా సహాయ కార్యదర్శి డి. వీరన్న తెలిపారు. జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టాక,జిల్లా గ్రామ పంచాయతీ అధికారి దిగివచ్చి మా సమస్య పట్ల రాష్ట్ర కమిషనర్ కి తెలియజేస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సతీష్, అశోక్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు






# విద్యారంగమే సమాజాన్ని సరైన విధానంలో నడిపిస్తుంది

## నాకు ఇతర వ్యాపారాలు ఏమీ లేవు -ఉద్యోగ విరమణ సమయంలో ఉన్న ఆస్తిలే నేటికీ ఉన్నాయి: అలుగుబెల్లి నర్సిరెడ్డి

బోనకల్. ప్రభాతవార్త,,

విద్యా రంగమే సమాజాన్ని సరైన విధానంలో నడిపిస్తుందని, ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొందిన సమయంలో ఎంత ఆస్తి ఉందో, ఎమ్మెల్సీగా 6 సంవత్సరాలు పని చేసిన తర్వాత కూడా అంతే ఆస్తి ఉందని, ఎమ్మెల్సీ ద్వారా అదనంగా, అక్రమంగా తాను ఏమి సంపాదించలేదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కలకోట, బోనకల్ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గురుకుల బాలికల విద్యాలయంలో గురువారం ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే పని చేశానన్నారు. అనేక సమస్యల పరిష్కారంలో తాను కీలకపాత్ర నిర్వహించినట్లు తెలిపారు. శాసన మండలిలో ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే, బయట ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా తాను పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. 6 సంవత్సరాల ఎమ్మెల్సీగా తనకు సంతృప్తిని ఇచ్చింది అన్నారు. మరోసారి అవకాశం ఇస్తే తాను విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే కృషి చేస్తానన్నారు. ప్రభుత్వాలు తీసుకువచ్చిన నూతన విద్యా విధానము వల్ల జరిగే అదనపు ఉపయోగం ఏమీ లేదన్నారు. 900 గురుకుల పాఠశాలలు, 900 మోడల్ కాలేజీలలో కనీసం 60 శాతం సీటు కూడా భర్తీ చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. పిఆర్సి తీసుకురావటంలో తాను ప్రభుత్వంతో అనేకసార్లు పోరాటం చేశానన్నారు. దాని ఫలితంగానే పిఆర్సి



ఫిట్మెంట్ పెరిగింది అన్నారు. ఇంకా కొంతమందికి కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కావాల్సి ఉందన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు కాంటీన్ జెన్సి నిధులు ఇవ్వకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. కనీసం కాలేజీకి రెండు లక్షల అయినా ఇవ్వాలని ప్రభుత్వాన్ని తాను కోరినట్లు తెలి విడుదల చేయాలని వినతి జేఏసీ లేదని కాంగ్రెస్ ప్రభుత నిర్వహించానని, చాలావరకు సమస్యల పరిష్క బాధ్యత ఉపాధ్యాయ పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు గార్లపాటి చిన్న రంగారావు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు యాకూబ్ పాషా, లెవిన్ స్టాన్, కె విజయ్, పాలకుర్తి రాణి పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను పకడ్బందీగా నిర్మూలించాలి.

## వల్లభి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన సిఐ వడ్డేపల్లి మురళి

ముదిగొండ ప్రభాతవార్త.

మండల పరిధిలోని గంధసిరి, పెద్దమండవ మున్నేరు ఇసుక రీచ్ ల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేపడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పగడ్బందీగా చర్యలు చేపట్టామని ముదిగొండ సీఐ వడ్డేపల్లి మురళీ అన్నారు. మండల పరిధిలోని వల్లభి గ్రామంలో ఆంధ్ర సరిహద్దులో చెక్ పోస్టును బుధవారం అయన అకస్మకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక అక్రమ రవాణాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కొరారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేపడితే చట్ట ప్రకారం జరినమాల విధించి కేసు నమోదు చేయడమే, కాకుండా వాహనాలు కూడా జప్తు చేపడతామని



తెలిపారు. అధికారులందరూ అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. మైనింగ్ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు సహకరించాలని కోరారు. చెక్ పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బంది, మైనింగ్ సిబ్బంది మూడు స్పిట్లుగా 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తారన్నారు అలాగే జీరో బిల్లులు, ఇసుక డబుల్ ట్రిప్పు, అదనపులోడులు, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనాలలో రవాణా, తప్పుడు గమ్యస్థానం, అలాంటి ఉల్లంఘన, అక్రమాలపై కేసు నమోదు చేపడతామన్నారు. అలాగే ప్రధాన నిర్వహణ పేర్లు తప్పకుండా బయటకు తీసుకురావాలని పోలీస్ సిబ్బందికు పలు సూచనలు చేశారు. మండల ప్రజలు బ్లడ్ ఫ్లూపై అప్రమత్తంగా ఉండాలి... ఆంధ్రప్రదేశ్‌లో బ్లడ్ ఫ్లూ కేసులు నమోదు కావడంతో ఆంధ్ర సరిహద్దు వల్లభి గ్రామంలో కూడా చెక్ పోస్టును అప్రమత్తం చేశామన్నారు. ఈ సరిహద్దులు ప్రాంతంలో 24 గంటలు చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశామని, ఇక్కడ పశుసంవర్ధక శాఖ సిబ్బందిని కూడా నియమించారని, వాహనాలు తనికే చేసిన అనంతరం అనుమతిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకించి కోళ్లు, కోడిగుడ్లు రవాణాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మన రాష్ట్రాలకు రాకుండా చర్య తీసుకుంటున్న మన్నారు. కోళ్లు, గుడ్లు, దానాతో ఏమైనా వాహనాలు వస్తే వాటిని తిప్పి పంపిస్తున్నారు. మండల ప్రజలందరూ బ్లడ్ ఫ్లూ పై అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# గిరిజన విద్యార్థులకు ఆంధ్రయ్య సేవలు భేష్

## -ప్రభుత్వ విద్యకు దూరమవుతున్న రాజీవ్‌నగర్ పిల్లలు

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలో రాజీవ్ నగర్ గ్రామంలో ఆదివాసి, గిరిజన బిడ్డలకు ప్రభుత్వ ఉపాధ్యాయుని ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పాలెం సుక్కయ్య అధ్యక్షతన విద్యార్థి తల్లిదండ్రులతో, విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ఆ గ్రామ పెద్దమనిషి గిరిజన యువకుడు ఆంధ్రయ్య ఇంటిని ఒక స్కూల్‌గా మార్చి సొంతంగా ప్రైవేటు టీచం ని పెట్టుకుని ఎన్ని ఉడుదుడుకులు వచ్చినా విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని, నిరక్షరాశులమైన మేము ఎంతో బాధపడుతూ కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని, మాకు పట్టిన గతి మా బిడ్డలకు రావొద్దని అధికారులను వేడుకున్నా ఆదివాసి బిడ్డలకు జాలి చూపని పరిస్థితి నెలకొందని అన్నారు. ఇకనైనా మా బిడ్డలను ఆలోచించి ప్రభుత్వం టీచర్‌ను ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నామని, కావున భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయన్న, పూనం జంబు, పోడియం జోగయ్య, భద్రమ్మ, కమలమ్మ, ఎడమే, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కోసం పరిసరాలు పరిశుభ్రం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండలంలోని చెర్వుగట్టు తరువాత అంతటి ఘనమైన బ్రహ్మోత్సవాలు జరిగే గోపలాయిపల్లి హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూల నుండే కాకుండా హైద్రాబాదు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం బుధవారం ఉదయం నార్కట్‌పల్లి నుండి గోపలాయిపల్లికి వెళ్ళే ఆర్చి నుండి దారి మొత్తాన్ని గ్రామపంచాయితీ సిబ్బంది తెల్లవారామునుండే శుభ్రపరిచారు. వార్షికోత్సవాల ఆసాంతం పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తున్నారు.

## ఛలో ఢిల్లీ, జంతర్ మంతర్ వద్ద మహాధర్నా విజయవంతం...




కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి గిరిజన విద్యార్ధి సంఘం టీం, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ గణేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలనే ప్రధాన డిమాండ్‌తో బుధవారం నిర్వహించిన ఛలో న్యూఢిల్లీ, జంతర్



మంతర్ వద్ద మహా ధర్నా విజయవంతం అయిందని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలభాయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూర్‌వీర్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఈనెల 15ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని, సేవాలాల్ మహారాజ్ జయంతి దేశవ్యాప్తంగా జరుపుకోవడానికి రూ.1000కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో సేవాలాల్ మందిరం ఏర్పాటుకు ప్రభుత్వం భూమి 5ఎకరాలు, ప్రతి మండలంలో 2ఎకరాలు చొప్పున సేవాలాల్ మందిరం కోసం రూ.5కోట్లు ప్రభుత్వం కేటాయించాలని, సేవాలాల్ మహారాజ్ జీవిత ప్రతిమను పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రతిష్టించాలని కోరారు. బంజారా బిడ్డలు మాట్లాడే గోరుబోలి భాషను భారత రాజ్యాంగం 8వ, షెడ్యూల్‌లో చేర్చాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎన్టీ, డీఎన్టీ, విజెఎన్‌టీ వివిధ క్యాటరీలో ఉన్న బంజారా బిడ్డలను ఎస్టీ కేటగిరిలో చేర్చాలని, హాతీరాం బానోజి మఠానికి సంబంధించిన ఆస్తులను కాపాడాలని అన్నారు. హాతీ రాం బావోజి ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయాలని, టీటీడీ బోర్డులో బంజారా బిడ్డలకు అవకాశం ఇవ్వాలన్నారు. జాతి కోసం, భావితరాల కోసం, జాతి సాంస్కృతి సాంప్రదాయలు కోసం కష్టపడేవారు కొందరు మాత్రమే ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్, ఎల్‌హెచ్‌పిఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జీ తేజావత్ స్వాతి బాయ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తేజావత్ రాందాస్ నాయక్, అజ్మీరా మాన్‌సింగ్ నాయక్, గిరిజన విద్యార్ధి సంఘం మూడ్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశం

కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండల కేంద్రంలో గురువారం ఉదయం 9గంటలకు బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల ప్రచార కార్యదర్శి జి.చందు బుధవారం తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు సకాలంలో విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని చందు కోరారు.

# భద్రాద్రి రామయ్యకు ఘనంగా సహస్ర కలశాభిషేకం

**-మంత్రముగ్ధులను చేసిన శ్రీరంగనాథ స్వామి వారి కళ్యాణం**

**-అధిక సంఖ్యలో వీక్షించి తరలించిన భక్తజనం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో స్వామి వారి ఉత్సవ మూర్తులకు బుధవారం ఘనంగా అర్చకస్వాములు సహస్ర





కలశాభిషేకం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని జరిగే ఈ క్రతువుకు సోమవారం అర్చకస్వాములు అంకురార్పణ చేయగా మంగళవారం సహస్ర కలశ స్థాపన, కలశ ఆవాహనం, అగ్నిప్రతిష్టాపన, సాయంత్రం వాస్తుపూజ కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ తరుణంలో బుధవారం శ్రీస్వామి వారి ఉత్సవ మూర్తులను అంతరాలయం నుంచి మేళతాళాల నడుమ పల్లకీలో ఆశీనులు చేసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చి బేడా మండపంలో ఆశీనులు చేశారు. అనంతరం వేదపండితులు, అర్చకస్వాముల వేదమంత్రాల నడుమ శ్రీస్వామి వారికి 1000ల కలశాలతో సహస్ర కలశాభిషేకం క్రతువును వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, మహానివేదన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనేక మంది భక్తులు పాల్గొని దర్శించి తరించారు.

**-మంత్రముగ్ధులను చేసిన రంగనాథ స్వామి వారి కళ్యాణం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి అనుబంధ దేవాలయమైన గుట్టపై గల శ్రీరంగనాథస్వామి వారి వార్షిక కళ్యాణం బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా స్వామి వారి ఉత్సవ మూర్తులను పల్లకీలో మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీరామదాసు ధ్యానమందిరంలోకి తీసుకుని వచ్చి ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆశీనులు చేశారు. ముందుగా అర్చకస్వాములు రంగనాథస్వామి వారి జీవిత ప్రాశస్త్యాన్ని, రాముడికి ఆరాధ్యదైవం అవ్వడం గల కారణాలను భక్తులకు వివరించారు. కళ్యాణ తంతో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, శ్రీస్వామి వారి, అమ్మవారి ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వ చనం, మంగళశాసనంతో కళ్యాణ తంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తులు కల్లార్పకుండా స్వామి వారిని చూస్తూ తరించారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షించారు.



# స్వచ్ఛంద సంస్థల సేవలు శ్లాఘనీయం

**-రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో స్వచ్ఛంద సంస్థల సేవలు శ్లాఘనీయమని రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఉద్ఘాటించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, మారుతీ నర్సింగ్ కళాశాల, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఐఎ, వాసవి అసోసియేషన్ యుఎస్ఏల సహకారంతో మారుతీ నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో ఆఖరి బ్యాచ్ (26) బుధవారం 55 మందిని ఎంపిక చేసిన సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికు ఆపరేషన్ నిమిత్తం తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పొదెం వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. అంధత్వ నివారణ రొకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడి, వారికి కావాల్సిన పూర్తి సహకారం అందజేస్తామన్నారు. అనంతరం ప్రోగ్రాం చైర్మన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ... జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అనుమతితో, ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్‌ల సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి సారథ్యంలో కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. నేటి వరకు 1021 మందికి కంటి ఆపరేషన్‌లు పూర్తి చేశామని, 600ల మందికి కంటి అద్దాలు ఉచితంగా అందజేశామని తెలిపారు. మొత్తం 168 మారుమూల గ్రామాల నుంచి పేద ప్రజలు హాజరై పరీక్షలు చేయించుకుని పూర్తి కంటి చూపును పొందారని తెలిపారు. కార్యక్రమంలో రొటేరియన్ జీ.రాజారెడ్డి, వై.సూర్యనారాయణ, డా.వై.భానుప్రకాష్, డా.వీ.కామేశ్వరరావు, సీ.హెచ్.శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మారుతీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగనిరతిని చాటుకున్న ఎస్పీఎఫ్ సిబ్బంది

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో ఎస్పీఎఫ్ సిబ్బంది బుధవారం తమ ఉద్యోగ నిరతిని చాటుకున్నారు. వివరాలలోకి వెళితే ... అనంతపురం జిల్లా గుంతకల్‌కు కాపాడి రమేష్ కుటుంబసభ్యులతో శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేయగా తన మాతృమూర్తి తన పర్సును ఆలయ పరిసరాల్లో పోగొట్టుకున్నారు. గంటన్నర తరువాత విషయాన్ని గమనించిన రమేష్ కుటుంబసభ్యులు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ నరసింహాలను ఆశ్రయించగా వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ద్వారా బ్యాగ్ అన్నదాన సత్రంకు వెళ్ళే దారిలో దేవాలయంపైకి వచ్చే మెట్ల వద్ద పడేసుకోగా ఓ వృద్ధురాలు బ్యాగును తీసుకున్న దృశ్యాన్ని గమనించి, ఎస్పీఎఫ్ సిబ్బంది బృందాలుగా విడిపోయి వృద్ధురాలి కోసం అన్నదానసత్రం, కరకట్ట, ఆటోస్టాండ్, బస్టాండ్, తదితర ప్రదేశాలలో వెతకసాగారు. చివరికు అన్నదాన సత్రంలో వృద్ధురాలు ఆచూకీ కనుగొని బ్యాగును స్వాధీనం చేసుకుని రమేష్‌కు అందజేశారు. బ్యాగులో భద్రపరిచిన రూ.10,500ల నగదు, వెండి బ్రాస్‌లైట్‌లు భద్రంగా ఉండడంతో కాపాడి రమేష్ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలిపిన వెంటనే స్పందించి బ్యాగ్ కొరకు అన్వేషించడానికి సహకరించిన ఈవో ఎల్.రమాదేవి, ఎస్పీఎఫ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈవో ఎల్.రమాదేవి హెడ్‌కానిస్టేబుల్ నరసింహా, కానిస్టేబుల్ శివ, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



# రేవంత్ రెడ్డి సర్కార్ విద్యాశాఖ మంత్రిని నియమించాలి

**-పీడీఎస్‌యూ**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం భద్రాచలం పట్టణంలో మదర్ తెరిసా డిగ్రీ కళాశాలలో ఆ సంఘ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్య హక్కు చట్టం నిర్దేశించిన ప్రమాణాలను 40597 ప్రభుత్వ పాఠశాలలో కేవలం ఆరు శాతం మాత్రమే కలిగి ఉన్నాయని నేషనల్ ఛాంపియన్ సర్వే తెలిపిందని, ప్రభుత్వ పాఠశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా పోతుందని అన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ విద్య సంస్థలలో వరుస ఘటన జరిగిన పాలకులు మొద్దు నిద్ర వీడడం లేదని, రాష్ట్రంలో అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని మందలించే స్థితికి విద్యా వ్యవస్థ చేరిందని పేర్కొన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడిన ప్రసక్తి లేదని, బాధితులపై చర్యలు తీసుకుంటానని ప్రకటించారని ఆయన అన్నారు. ప్రభుత్వ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ లో ఈ ఏడాది 40 సార్లు ఫుడ్ పాయిజన్ జరిగి 1040 మంది విద్యార్థుల ఆసుపత్రిలో చేరారని ఆయన అన్నారు. ఇప్పటివరకు మిస్ చార్జీలు కాస్మో చార్జెస్ విడుదల చేయక అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు.కావున విద్యాశాఖ మంత్రిని నియమించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ని విడుదల చేయకుండా కాలయాపన చేస్తే రాష్ట్రంలో మరో విద్యార్థి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.




# ఐటిడిఏ మ్యూజియంను పూర్తిస్థాయిలో హరిత వనంగా తీర్చిదిద్దాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఐటీడీఏ ప్రాంగణంలో పర్యాటకుల కోసం ముస్తాబు చేస్తున్న గిరిజన మ్యూజియం గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో పాటు పూర్తిస్థాయిలో హరిత వనంగా శోభిల్లేల చూపరులను ఆకట్టుకునే విధంగా డిజైన్‌గా రూపుదిద్దుకునేలా ఏర్పాట్లు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియమును సందర్శించి మ్యూజియం పరిసరాలలో ఏర్పాట్లు చేసే వివిధ రకాల పూలు మరియు షోకేజ్ చెట్లు, పచ్చటి నారుతో డిజైన్ గా వివిధ భంగిమలతో తయారుచేసిన కళాకృతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటేషన్ ఏర్పాటు కొరకు తీసుకువచ్చిన పూల చెట్లను సెల్ఫీ పాయింటు మరియు మంచె, నిర్మాణం చేపట్టిన గుడిసెల ముందు అందంగా అమర్చాలని అలాగే బోటింగ్ చేసే ప్రదేశంలో సేఫ్టీగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి పూర్తిగా చదును చేయాలని, సందర్శకులు కూర్చొని బోటింగ్ తిలకించడానికి డైనింగ్ టేబుల్స్ మరియు కుర్చీలు వెదురుతో తయారు చేసినవి ఏర్పాటు చేయాలని, మంచెపై కూడా వెదురుతో తయారుచేసిన డైనింగ్ సెట్ కుర్చీలు అందంగా అమర్చాలని, గిరిజన మహిళలు, గిరిజన రైతులు వ్యవసాయ పద్ధతులు, వారి జీవన విధానాలు, సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పెయింటింగ్స్ 15 రోజులలో పూర్తయ్యే విధంగా చూడాలని, బాక్స్ క్రికెట్ కోసం ఏర్పాటు చేస్తున్న గ్రౌండ్ నిర్మాణం పనులు ప్రారంభించాలని అన్నారు. ప్లాంటేషన్ ఏర్పాటు కొరకు తీసుకువచ్చిన పూల చెట్లను మరియు వివిధ భంగిమలతో తయారుచేసిన కళాఖండాలను పర్యాటకులు చూసి సెల్ఫీ ఫోటోలు దిగే విధంగా అమర్చాలని ఉద్యానవనాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, క్రాఫ్ట్ టీచర్లు సరస్వతి, సునంద తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి శిక్షణ



**ఖమ్మం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** జిల్లాలో నిర్వహించు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వీరి కోసం 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఫిబ్రవరి 13న ముగుస్తుందని, పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు గురువారం వరకు తెలుస్తాయని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంతకుముందు మాస్టర్ ట్రైనర్ లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి లు పోలింగ్ నిర్వహణపై వివరిస్తూ, ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరుగనున్నదని, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై సిబ్బంది అవగాహన కల్పించుకోవాలని, ప్రిఫరెన్షియల్ ఓటింగ్ విధానంతో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం, సీల్ చేసే పద్ధతులపై అవగాహనతో ఉండాలని అన్నారు. ఫిబ్రవరి 26న డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి పోలింగ్ సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని, ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు. పోలింగ్ లో ఓటు వేసేందుకు గుర్తింపు పొందిన ఐడిని ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. ఓటర్ గుర్తింపు జరిగిన తర్వాత పోలింగ్ కేంద్రంలో ఉన్న రెండవ అధికారి ఓటరు వివరాలను నమోదు చేసుకొని, ఓటర్ సంతకం తీసుకొని బ్యాలెట్ పేపర్ జారీ చేయాలని, సంతకం చేయని పక్షంలో బ్యాలెట్ పేపర్ జారీ చేయవద్దని అన్నారు. బ్యాలెట్ పేపర్, వాయిలెట్ స్కెచ్ పెన్ తో సహ ఓటర్ కు అందిస్తూ అవసరమైతే ఓటింగ్ విధానాన్ని తెలియజేయాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ లో ఓటు వేసి, బ్యాలెట్ పేపర్ ను మడిచి బ్యాలెట్ బాక్స్ లో వేయాల్సి ఉంటుందని, ఈ ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ నాడు ఉదయం 730 గంటలకు ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించాలని, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీల్ చేయాలని, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండే విధంగా పేపర్ అతికించాలని, ఓటర్ సీక్రెసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే ఉదయం 10.00, మధ్యాహ్నం 12.00, 2.00 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4.00 గంటలకు పోలింగ్ జరిగిన వివరాల రిపోర్ట్ పంపాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని అన్నారు. చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండుసార్లు పరిశీలించుకోవాలని , విధులను పక్కాగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## మోహన్ భగవత్‌ను దేశ, బహిష్కరణ చేయాలి

### ఎన్ఎస్‌యుఐ నాయకులు ఉదయ్, పటాన్..

### మోహన్ భగవత్ దిష్టిబొమ్మను దహనం చేసిన విద్యార్థి సంఘం

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి** భారతదేశ స్వాతంత్ర ఉద్యమాన్ని స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల అవమానపరిచే విధంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు ఉన్నాయని మోహన్ భగవత్ ను దేశ బహిష్కరణ చేయాలని ఎన్ ఎస్ యు ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఉదయ్, నాయకులు పఠాన్ యశ్వంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహన్ భగవత్ దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. భారతదేశ పతాకాన్ని గౌరవించని ఆర్ఎస్ఎస్ సంస్థ ఉగ్రవాద సంస్థల కంటే చాలా ప్రమాదకరమైనది కాబట్టి వెంటనే వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దేశద్రోహ కేసు నమోదు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజయ్, దినేష్, గణేష్, నిగ్నేష, రఫీ, అజయ్ ,ఆరిఫ్ ,ఫయాజ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు...

## భూగర్భ జల శాఖ ల్యాబ్‌ను సందర్శించిన బేబీమూన్ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన బేబీ మూన్ కరస్పాండెంట్ కె సా వీరన్న భాస్కర్

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



ఖమ్మం నగరంలోని బేబీమూన్ పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం భూగర్భజల శాఖ ల్యాబ్ ను సందర్శించారు. భూగర్భ జల స్థాయి, నీటి సాంద్రతను నీటిలోని లవణాల స్థాయిని, ఫ్లోరిన్, పి హెచ్ విలువలు వలు అంశాలను ల్యాబ్ లో ఏ విధంగా పరీక్షిస్తారు ఏ విధంగా వాటిని విశ్లేషిస్తారు అనే విషయాన్ని అక్కడి సైంటిస్టులను అడిగి 9వ తరగతి విద్యార్థులు నేర్చుకోవడం జరిగినది. ఈ సందర్భంగా భూగర్భ జల శాఖ అధికారులు విద్యార్థులకు భూగర్భ జల సంరక్షణ, కాలుష్యం వాటి నివారణ వంటి అంశాలపై చక్కటి వివరణను అందించి అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయికి తీసుకెళ్లి పాఠ్యాంశాలను బోధిస్తున్నటువంటి పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకించి వారు కొనియాడారు. అదే విధంగా ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను మరియు పరిశుభ్రమైన నీటిని వినియోగాన్ని ఏ విధంగా భవిష్యత్తులో నీటిని ఆదా చేసుకోవాలి , భవిష్యత్ తరాలకు అందించాలి అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. దీనిపై విద్యార్థులు వారికి ధన్యవాదములు తెలిపినారు. క్షేత్రస్థాయిలో నీటి సాంద్రత నీటి వనరుల విలువలను విద్యార్థులకు అవగాహన కల్పించిన భూగర్భ జల శాఖ అధికారులకు పాఠశాల యాజమాన్యం కేసా వీరన్న, కేసా భాస్కర్ లు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## సిరి చైతన్య జూనియర్ కళాశాలలో సీఎంప ఫౌండేషన్

### విద్యార్థిని అభినందించిన సోమయ్య

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

సాధారణ పేద విద్యార్థులతో అసాధారణ ప్రతిభను కనబరుస్తూ కార్పొరేట్ కళాశాల లకు దీటుగా సీఎంపలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న సిరి చైతన్య జూనియర్ కళాశాల లేదు ఫౌండేషన్ లో దూసుకుపోతుంది. కళాశాల ప్రిన్సిపాల్ జి. సోమయ్య నేతృత్వ ంలో కొనసాగుతున్న ఈ కళాశాలలో నిరు పేద మధ్యతరగతి విద్యార్థులతో ఉత్తమ ఫలి తాలు సాధించడం విశేషం. సీఎంప చదవ టానికి గట్టి ఫౌండేషన్ ఇస్తున్న సిరి చైతన్య జూనియర్ కళాశాల నుంచి విద్యా బోధన పొందిన కె .రామ్ చంద్రన్ అనే విద్యార్థి సీఎంపలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆ కళాశాలకు మంచి పేరును సంపాదించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాంచంద్రన్ ను కళాశాల ప్రిన్సిపల్ జి. సోమ య్య అధ్యా పకబృందం అభినందనలు తెలియజేశారు.

# కరుణగిరి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

### ఈనెల 27 నుంచి మార్చి 2 వరకు ఉత్సవాల నిర్వహణ

### రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరుకానున్న భక్తజన సందోహం

**ఖమ్మం కల్లూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** ఈనెల 27 ,28 , మార్చి 1, 2 తేదీలలో జరగబోయే కరుణగిరి పుణ్యక్షేత్రం ఉత్సవాల పోస్టర్లు స్థానిక కరుణగిరి చర్చిలో ఖమ్మం మేతరాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ బుధవారం ఆవిష్కరించారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు పర్యవేక్షణలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో దశాబ్దాల కాలంగా కరుణగిరి ఉత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఉన్నదని, ఈ వేడుకల్లో తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారని , ఈసారి కూడా కరుణ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా , ఆధ్యాత్మికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కరుణామయుడైన ఏసుప్రభువు, మేరీ మాత కొలువైయున్న కరుణగిరి పుణ్యక్షేత్రం భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకంగా నిలుస్తున్నదని వివరించారు. శాంతి సమాధానం ప్రబోధించిన యేసుప్రభువు బోధనలు అందరికీ రక్షణ నిస్తూ మార్గదర్శకంగా ఉంటున్నాయన్నారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు మాట్లాడుతూ కరుణగిరి ఉత్సవాలలో ఈనెల 27న ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ చే పతాకావిష్కరణ, 28వ తేదీన ఏలూరు డివైన్ వర్డ్ రిట్రీట్ సెంటర్ ముఖ్య ప్రసంగీకులు ఫాదర్ జెన్సీ, ఎస్విడి చే ప్రత్యేక స్వస్థత ప్రార్థన ఉంటాయని పేర్కొన్నారు. మార్చి ఒకటో తేదీన పూర్వ బిషప్ మైపన్ పాల్ చే ప్రత్యేక ప్రార్థనలు, చివరి రోజు మార్చి 2 తేదీన కర్నూలు పీఠ కాపరి గోరంట్ల జ్యానేష్ చే , ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ చే, మత గురువులతో పండుగ సమిష్టి దివ్య బలి పూజ , సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన మత గురువులు, మఠ కన్యలు , నిర్వాహక కమిటీల ఆర్గనైజర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.






## భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆర్థికసహాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :



భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీవిద్యాభ్యాస పాఠశాలకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం పాఠశాలలో వి.సాయికార్తీక్ జన్మదిన వేడుకలను నిర్వహించి విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సింగరేణి అదనపు మేనేజర్ వి.అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సామాజిక సేవలో భరోసా వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న విశేష కృషిని ఆయన అభినందించారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశపరీక్షా ఫీజుల నిమిత్తం భరోసా వెల్ఫేర్ సొసైటీ అందిస్తున్న రూ.5వేలు విరాళాన్ని పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, సేఫ్టీ ఆఫీసర్, భరోసా వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు లింగబాబు, సుధాకర్, భరోసా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అమీనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న సీపీఐ సభను విజయవంతం చేయాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :



ఈ నెల 17న మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామంలో నిర్వహించే సీపీఐ భారీ సభకు కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి పిలుపునిచ్చారు. ఆయన బుధవారం చిక్కుడుగుంట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాల సందర్భంగా గ్రామంలో అమరవీరుల స్మారక పైలాన్ ఆవిష్కరణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్‌పాషా చేతుల మీదుగా జరుగుతుందన్నారు. అనంతరం నిర్వహించే సభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, మేడ నాగేశ్వరరావు, గద్దం మనోహరాచారి, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## స్పర్శ్ లెప్రోసీ అవగాహన సదస్సు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :



మణుగూరు ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో స్పర్శ్ లెప్రోసీ అవేర్నెస్ కార్యక్రమాన్ని(ఎస్ఎల్ఏసీ) బుధవారం మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేటర్ పరంగిని మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వలన వస్తుందని, ఈ వ్యాధి చర్మానికి, నరాలకు సోకుతుందని, చర్మంపై ఎటువంటి రాగి రంగు మచ్చలున్నా, స్పర్శ లేకున్నా ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. వైద్య సిబ్బంది రాంప్రసాద్, కృష్ణ, సుమ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాకు అంతరాయం

**- మణుగూరు ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గోదావరి నుంచి మంచినీటిని సరఫరాచేసే పాత పైప్‌లైను మరమ్మత్తులకు గురవడంతో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. మణుగూరు ఏరియా రాజుపేట గ్రామంలో గోదావరి నీటిని సరఫరా చేసే మంచినీటి పైపులైను తరచూ మరమత్తులకు గురవుతున్న దృష్ట్యా పాత పైప్‌లైను తీసి కొత్తపైప్‌లైను మార్చడం జరుగుతుందన్నారు. ఈ మరమ్మత్తుల నేపథ్యంలో ఏరియాలోని పీవీకాలనీ, బంగ్లాస్ ఏరియా, అన్ని గనులు, డిపార్టుమెంట్లు, రైల్వేస్టేషన్ ఏరియాలకు ఈ నెల 13 మధ్యాహ్నం నుంచి 15వ తేదీ వరకు మంచినీటి సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. 15వ తేదీ సాయంత్రం నుంచి యధావిధిగా నీటిని సరఫరా చేయబుతుందని, ఏరియా ప్రజలు, కార్మిక కుటుంబాలు సహకరించాలని ఆయన కోరారు.

## వనదేవతలను దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :



మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామంలో శ్రీసమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతర ఈ నెల 12న ప్రారంభమై 15వరకు నిర్వహించనున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం వనదేవతలైన శ్రీసమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే వనదేవతల జాతరలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని, ప్రజలందరికీ వనదేవతల దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ఆలయకమిటీ సభ్యులు, ఆదివాసీ గిరిజన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అన్యమత ప్రచారాన్ని అడ్డుకున్న విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు

**పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం**

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 12.

ఎటువంటి అనుమతి లేకుండా అన్యమత ప్రచారం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరించారు. మండల పరిధిలోని అమరారం గ్రామంలో గత కొన్ని రోజులు క్రితం కొంతమంది క్రైస్తవ మత ప్రచారకులు క్రైస్తవ మత ప్రచారాన్ని నిర్వహిస్తుండగా విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు అడ్డుకున్నారు.ఈ నేపథ్యంలో జరిగిన వాదనలో మత ప్రచారం చేస్తుండగా అడ్డుకున్న వారిపై ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో సదరు క్రిష్టియన్ మత ప్రచారకులు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటన పై విచారణ చేపట్టారు.విచారణలో భాగంగా ఏడూళ్ళ బయ్యారం ఎస్ ఐ రాజ్ కుమార్ ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి,మందలించి వివాదం సద్దుమణిచారు. అనంతరం ఎస్ ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా అన్యమత ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా అనుమతులు లేకుండా గ్రామాల్లో ఇబ్బందికరంగా అన్యమత ప్రచారం చేసే వారి పై స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని,వారి పై ఇతర మత సంఘాలు, ప్రజలు అడ్డుకుని గొడవలు సృష్టించవద్దని, ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.అన్యమత ప్రచారాన్ని అడ్డుకున్న వారిలో వీ హెచ్ పీ కార్యకర్తలు చిలకమర్రి లక్ష్మణరావు,దాట్ల రామచంద్రరాజు, మునిగల రామారావు, బాబ్జీ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ లో నేతకానిలకు ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేయాలి

**- దుర్గం ప్రేమ్ కుమార్**

కరకగూడెం, ప్రభాత వార్త:



ఎస్సీ వర్గీకరణ లో నేతకాని ల కు ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రం లో నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవలే ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ ఇచ్చిన రిపోర్ట్ లో నేతకాని కులస్తులను మాల సామాజిక వర్గం వున్న అత్యధిక అభివృద్ధి చెందిన కులాల జాబితాలో గ్రూప్ 3 లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేతకాని సామాజిక వర్గం ను మాల కులాలకు సంబంధం లేకుండా నేతకాని మరికొన్ని వెనుకబడిన కులాలను కలిపి ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని పత్రికల ద్వారా విన్నవించుకుంటున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్,ములుగు జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బాడిశ సువాష్, భద్రాద్రి జిల్లా యూత్ లీడర్ గోగు సాయి,జాడి దినేష్ జాడి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గద్దె చేరిన సారలమ్మ.. పగిడిద్దరాజు..

కరకగూడెం,ప్రభాత వార్త:



ఆదివాసి సంప్రదాయాలతో ప్రారంభమైన చిరుమళ్ళ సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం కుంకుమ పూజ, మండమేలుగుడు కార్యక్రమంతో ప్రారంభమై బుధవారం వెంకటాపురం గ్రామం సారలమ్మ, దూళిముత్తి, అంజన్న వడగలను చందా వంశీయులు వెళ్లి పూజలు నిర్వహించి మేళ తాళాల మధ్య ఊరేగింపుగా కరకగూడెం, వట్టం వారి గుంపు మీదగా సమ్మక్క సారలమ్మ గుడి వద్దకు రాగా ఆలయ పూజారులు పూజ నిర్వహించి వడగలను గుడి ఆవరణలోకి తీసుకెళ్లి గద్దెల మీద ప్రతిష్టించారు. అనంతరం ఎదర గ్రామంలో నుంచి పగిడిద్దరాజును తీసుకొని రాగా పొలకమ్మతోగు అటవీ ప్రాంతంలో ఆలయ పూజారి లు ప్రత్యేక ఆదివాసి సంప్రదాయాలతో పూజలు నిర్వహించి మేళతాళాల మధ్య పోలకమ్మతోగు, చందా వారి గుంపు మీదగా సమ్మక్క సారలమ్మ ఆలయం వద్దకు తీసుకొని వచ్చి పగిడిద్దరాజు గద్దెమీద ప్రతిష్టించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై పగిడిద్దరాజు సారలమ్మ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి చందా వీరయ్య మాట్లాడుతూ,గురువారం మధ్యాహ్నం ముసలమ్మ గుట్ట నుండి వన ప్రవేశం చేసి తీసుకొని వస్తారని ఇలవేల్పులు పడిగెలతో ఎదురు వెళ్లి ఎదురుకోలు నిర్వహించి తల్లి సమ్మక్కను గుడి వద్దకు తీసుకొని వచ్చి రాత్రి పగిడిద్దరాజుకు సమ్మక్కకు వివాహ మహోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఎదుర్కోలు మహోత్సవానికి ప్రజలు భారీ ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న హరిప్రసాద్

బూర్గంపహాడ్ ,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:

సారపాక ఐటిసి పిఎస్పీడీలో ఇటీవల జరిగిన గుర్తింపు ఎన్నికల్లో భారీ విద్య నమోదు చేసుకున్న టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ బుధవారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సత్యవ్రత శర్మ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించారు. మాజీ సర్పంచ్ సిరి పురపు స్వప్న, కర్రీ రాజేంద్రప్రసాద్, సతీష్ రెడ్డి, బొల్లు నాగేశ్వర రావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

# ట్రెజరీ కార్యాలయంలో అక్రమాలు..

## ప్రభుత్వ ఖజానాకు గండి..

### అవినీతికి పాల్పడుతున్న డిడివో లు..

*ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*

ప్రభుత్వ నిధులను కాపాడాల్సిన ఓ వ్యవస్థ అడ్డదారులు తొక్కుతున్నది. ఆ వ్యవస్థ నిధులను దారి మళ్లిస్తుండడంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీవ్ర ముప్పు వాటిల్లుతున్నది.. ఈ విధమైన అక్రమ పద్ధతులు ఇల్లందులో వెలుగుచూస్తున్నాయి.. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన పన్నులను ఎగవేసేందుకు పలు వ్యవస్థల డ్రాయింగ్ అధికారులే నడుం బిగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి ఆర్థిక సంవత్సరం చివర( మార్చి)లో వివిధ శాఖలు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, ఇతర ఆర్థిక బకాయిల లెక్కలు తేలుస్తుంటారు. అయితే ఆ పన్నులను ప్రభుత్వానికి చేరకుండా గల్లంతు చేయడానికి కొన్ని శాఖల డిడిఓ లు అక్రమ పద్ధతులను ఎంచుకుని లక్షలు పోగేసుకున్నట్లు సమాచారం. ఈ విషయం కాస్త బయటకు పొక్కడంతో ఇల్లందు ట్రెజరీ ఆఫీసర్ నిఘా పెంచగా అనేక అవకతవకలు బయటపడ్డట్టు సమాచారం. అడుగడుగునా అక్రమాలు.. ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, ప్రాజెక్టు ఖర్చులు, కాంట్రాక్టర్ల బిల్లులు మొదలైన వాటిలో నుంచి ఆదాయపన్ను, ప్రొఫెషనల్ టాక్స్, జీఎస్టీ వంటి




పన్నులను సేకరించి వాటిని ఖజానాలో జమ చేయాల్సిన బాధ్యత డి డి ఓలదే. కానీ కొందరు అధికారులు, లెక్కల శాఖ అధికారులతో చేతులు కలిపి తప్పుడు లెక్కలు తయారుచేసి పన్నులను మళ్లిస్తున్నట్లు తెలిసింది. పన్ను మినహాయింపు పేరుతో నకిలీ బిల్లులను జోడించి తప్పుడు లెక్కలు చూపించి, అసలు లెక్కలను తక్కువగా జమ చేస్తున్నారని తెలుస్తోంది. పన్నుల ఎగవేతకు తెర లేపుతున్న వైనం..ఉద్యోగుల వేతనాలు నుంచి సేకరించిన పన్నులను ప్రభుత్వ ఖజానాకు చెల్లించకుండా తప్పుడు లావాదేవీల ద్వారా దారి మళ్లిస్తున్నట్లు చెబుతున్నారు. స్వీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు ఆ నిధులను ఇతర మార్గాలకు మళ్లించేందుకు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని విమర్శలు ఉన్నాయి..ప్రాథమిక విచారణ చేపట్టిన ట్రెజరీ అధికారి? ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ఎగవేసేందుకు జరుగుతున్న తతంగంపై ఇల్లందు ట్రెజరీ అధికారి ప్రాథమిక విచారణ చేపట్టినట్లు సమాచారం ఇప్పటికీ అనేక అనుమానస్పద లావాదేవీలను ఆయన గుర్తించారని తెలుస్తుంది. కొన్ని శాఖలైతే అధిక మొత్తాన్ని ఖజానాకు చెల్లించాల్సి ఉన్నప్పటికీ తప్పుడు పత్రాలతో తక్కువ గా చూపించే ప్రయత్నాలు చేసినట్లుగా గుర్తించారని తెలిసింది. విచారణలో తప్పు చేసినట్లుగా తేలితే శాఖా పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత అధికారులను బ్లాక్ లిస్టులో పెట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. కఠినంగా శిక్షించాలి..వివిధ రూపాల్లో చెల్లిస్తున్న పన్నులను దారిమళ్లిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అదే కాకుండా గల్లంతైన నిధులను తిరిగి వసూలు చేయాలని కోరుతున్నారు. లేకుంటే భవిష్యత్తులో అక్రమాలు మరింత పెరిగి ప్రభుత్వ ఖజానాకు తూట్లు పడే అవకాశం ఉందంటున్నారు. డిడివో లు సమర్పిస్తున్న లెక్కలపై మరింత దృష్టి సారించి, నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని కోరుతున్నారు. అంతేకాకుండా డిడి ఓ ల విధివిధానాలను పునసమీక్షించాలని కోరుతున్నారు. అయితే ఈ వ్యవహారంపై ట్రెజరీ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేసి చూడాల్సి ఉంది.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపిద్దాం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పులి నరోత్తం రెడ్డిని గెలిపించాలని నాయకులు కోరారు. బుధవారం ఇల్లందు ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి విజయం కోసం ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు శ ఎడ్ల అశోక్ రెడ్డి ,సహ ఇంచార్జ్ జిల్లా సీనియర్ నాయకులు జీవీకే మనోహర్ మాట్లాడారు. ఎన్నికల్లో ఉపాధ్యాయ సమస్యల పట్ల విశాల అవగాహన ఉన్నవారు, మాజీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులుగా ఎంతో అనుభవం



కలిగి, ఉపాధ్యాయులకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పులి సరోత్తం తప్పక విజయం సాధిస్తారని అన్నారు. 10 నెలల్లోనే అన్నివర్గాల ప్రజల వ్యతిరేకత పొందిన కాంగ్రెస్ పాలన పట్ల ఉపాధ్యాయ వర్గాల్లో కూడా తీవ్ర వ్యతిరేకత ఉందని, ఎన్నికల హామీల్లో పిఆర్సి అమలు వాగ్దానాన్ని అమలుచేయకపోవడం వల్ల ఉపాధ్యాయులంతా పులి సరోత్తం రెడ్డినీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్ పుణ్యానాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్ర నాయక్, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు మావునూరి మాధవ్, జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్, రాష్ట్ర గిరిజన మోర్చ అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్, పట్టణ ఉపాధ్యక్షులు శివకుమార్ ఖండేల్ వాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి రేవల్ల నాగరాజు, ఇల్లందు, గార్ల, బయ్యారం, కామేపల్లి మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌పిపి ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్మెంట్ పై శిక్షణ

*ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని వైసిఓఏ క్లబ్ లో బుధవారం ఎస్‌పీపీ ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్మెంట్ పై ఈఆర్పి డిపార్ట్మెంట్ కార్పొరేట్ విభాగానికి చెందిన వారు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ మాన్యువల్ ఫైల్ డిస్పాచ్ నుంచి ఆన్లైన్ ఫైల్ డిస్పాచ్ కు త్వరలోనే మారుతున్నామని, ఈ మార్పులో భాగంగా మాన్యువల్ డిస్పాచ్ లో ఖర్చు అయ్యే చాలా సమయం, శ్రమను ఈ విధానం ద్వారా ఆదా చేయవచ్చుని తెలిపారు. ఈఆర్పి డిపార్ట్మెంట్ కార్పొరేట్ నుంచి హరప్రసాద్ హాజరై వివిధ రకాల నోట్ ఫైల్స్, డాక్ ఫైల్స్, ఎఫ్ఎల్ మ్ వెబ్ అప్లికేషన్ లో ప్రాసెస్ విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో లో ఎస్ ఓ టు జీఎం రామస్వామి, డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, డీజీఎం (సివిల్) రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, మేనేజర్ (ఐ.టి) సుధాకర్, పర్చేస్ అధికారి దిలీప్ కుమార్, కార్పొరేట్ ఐ



టి విభాగం నుంచి జి. శ్రీ రమ్య మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు హాజరయ్యారు.

## డిపెండెంట్ నియామకాల కొరకు ముఖాముఖీ

*ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:*

సింగరేణి ఇల్లందు ఏరియాలో సింగరేణి వారసులకు ఉద్యోగాలకై ముఖాముఖిలు నిర్వహించారు. ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయినవారికి రామదాస్ క్వాలిటీ మేనేజర్ మాట్లాడుతూ ఇల్లందు సెక్యూరిటీ డిపార్టుమెంట్ నుండి కారుణ్య



నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసులకు వారి కుటుంబ సభ్యుల మరియు సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అతనిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం. (పర్సనల్) జి.వి.మోహన్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, మరియు క్లార్క్లు రామకృష్ణ, అపర్ణ, రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## వెంకట్యాతండ ప్రీమియర్ లీగ్ లో టైగర్ టీమ్ గెలుపు...



*.టేకులపల్లి,ఫిబ్రవరి11, ప్రభాతవార్త:*

శ్రీరామ్ మెమోరియల్ కప్ 2025 వెంకట్యాతండ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 ట్రోఫీలో భాగంగా బుధవారం కింగ్స్ 11 స్టార్ తో జరిగిన ఆఖరి మ్యాచ్లో టేకులపల్లి టైగర్ టీమ్ ఘనవిజయం సాధించారు. శ్రీరామ్ మెమోరియల్ కప్ 2025 వెంకట్యాతండ ప్రీమియర్ లీగ్ సీజన్ 1లో 30 టైం లతో టోర్నమెంట్ను ప్రారంభించి క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తితో ఆడి గెలుపు ఓటములను విజయాలుగా తీసుకున్న క్రీడాకారులు, అయితే టేకులపల్లి టైగర్ ఓటమనేది చవి చూడకుండా బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో కింగ్స్ 11 స్టార్ తో పోటీపడి ఎంతో ఓర ఓరిగా జరిగిన ఈ మ్యాచ్లో ఎట్టకేలకు టేకులపల్లి టైగర్ టీంకప్‌ను కైవసం చేసుకుంది. వీరికి వెంకట్యా తండ, బేతంపూడి గ్రామ పెద్దలు, పలువురు ఉద్యోగులచే గెలుపొందిన టీమ్కు కప్పును అందించారు. ఈకార్యక్రమంలోమండలకాంగ్రెస్ నాయకులు ఇది గణేష్, హెచ్ఎం లక్ష్మణ్, నరేష్, నోముల భానుచందర్, మేనేజ్మెంట్ చందు, భద్రం, ఇంతియాజ్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసి యువత విద్య, క్రీడల పై దృష్టి పెట్టాలి:

*గుండాల. ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*



గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవి రామవరం గ్రామంను గుండాల సిఐ రవీందర్ సిబ్బంది సందర్శించి వారికి వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ ఆదివాసి యువత నక్సలిజానికి, అసాంఘిక శక్తులకి దూరంగా ఉండాలని, అభివృద్ధి దిశగా పయనించాలని తెలిపినారు. యువత విద్య వైపు తమ దృష్టిని మళ్ళించాలని, అప్పుడే ఆదివాసి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపినారు. అదేవిధంగా క్రీడలను తమ దైనందిక కార్యక్రమాలలో భాగంగా చేసుకోవాలని, దాని ద్వారా శారీరకకంగా మరియు మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన, అనుమానస్పద వ్యక్తులు వచ్చిన పోలీస్ వారికి వెంటనే తెలియజేయాలని చెప్పారు. ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే నాటు వైద్యం వాడకుండా, డాక్టర్లచే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలని, అంతేగాని నాటువైద్యం వాడి అనవసరంగా ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని చెప్పినారు. అడవి రామవరం గ్రామస్తులు తమకు వాలీబాల్ కిట్టు ఇవ్వడం ద్వారా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## రైతులకు బయోమాస్ ప్లాంట్ ఉపయోగపడేలా కృషిచేయండి

## నిర్వాహకులకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

*తల్లాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

రైతుల సంక్షేమం కోసం బయో మాస్ ప్లాంట్స్ దోహదపడే విధంగా యాజమాన్యం కృషిచేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. బుధవారం తల్లాడలో అగ్ని ఎస్కో బయో మాస్ ప్లాంట్‌ను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్లాంట్‌ను కలియదిరిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, బయో మాస్ ప్లాంట్ నిర్వాహకులు వెనిగండ్ల మదన్‌కిషోర్ మంత్రి తుమ్మలను, దయానంద్‌ను సన్మానించారు.

### రైతులకు ఎంతో లాభం....

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ళ రాము

రైతులు పండించిన పంట వ్యర్థాలను పంట పొలాల్లో దగ్ధం చేయకుండా ప్లాంట్‌కు తరలిస్తే రైతులు లబ్ధి పొందవచ్చని గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ళ రాము అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎండిన



పంట వ్యర్థాలను పొలంలో కాల్చితే భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గుతుందని, తద్వారా పర్యావరణం కూడా విషతుల్యంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పంట వ్యర్థాలను ప్లాంట్‌కు తరలించి లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, అడపా అనిల్ చౌదరి, మారెళ్ళ లక్ష్మణరావు, కొమ్మినేని ప్రభాకరరావు, ఎర్రి నరసింహారావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, ప్రముఖ కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నాయకులు చేరికలు



*వైరా,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:*

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు పెరుగు ప్రసాద్, సురేష్ క్యాంపు కార్యాలయంలో మూడు రంగుల కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన కొత్తవారు, పాత వారందరూ కలిసి ఇబ్బందులు లేకుండా ప్రయాణం చేయాలని భవిష్యత్తులో జరిగే వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపాలిటీ మాజీ చైరమన్ సూతకాని జైపాల్, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల హరినాథ్, కట్ల సంతోష్, బోళ్ళ గంగారావు, పాలేటి నర్సింహారావు, కట్ల సాయికుమార్, కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వృక్షార్చన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### -మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపు



*దమ్మపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని ఈనెల 17న నిర్వహించతలపెట్టిన వృక్షార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని తాటిసుబ్బన్నగూడెంలోని మెచ్చా నివాసంలో వృక్షార్చన కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త సంతోష్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే వృక్షార్చన కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని 3 మొక్కలు నాటాలన్నారు. వాటివద్ద సెల్ఫీలు దిగి వాట్సప్ పంపాలన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవడమే మన కెసిఆర్‌కి ఇచ్చే పుట్టినరోజు కానుక అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావు జోగేశ్వరావు, సోయం వీరభద్రం, దొడ్డ రమేష్, గాజుబోయిన ఏసుబాబు, తూతా నాగమణి, ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు, శ్రీరాముల చక్రధర్‌రావు, పర్వతనేని అప్పారావు, సోడెం గంగరాజు, దొడ్డ శ్రీను, కోర్స వెంకటేష్, వాడపల్లి ఏసు, నాని, నాగబాబు, తట్టుకోళ్ళ వినోద్, పిట్టల లాలు, హరికృష్ణ, నాగేశ్వరావు, లక్ష్మయ్య, చరణ్, సతీష్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలి

*అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*



విద్యార్థి నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలని, తెలియని విషయాలను ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకోవాలని కాంప్లెక్స్ హెచ్ఎం హరిత పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో జరిగిన బాలమేళ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభకు అభ్యసనే పునాదిగా నిలుస్తుందని, నిరంతరం అభ్యసనం జరపాలని అన్నారు.



ముఖ్యంగా విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మల్లిఖార్జునరావు, కరిష్మా, కట్టా మధు, సిఆర్‌పి ప్రభాకరా చార్యులు తదితరులు పాల్గొన్నారు.




## జేఈఈ లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

*దమ్మపేట,ఏజెన్సీ,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*





స్థానిక దమ్మపేట గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులు జేఈఈ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ భూక్యా సీతారాములు ప్రకటన లో పేర్కొన్నారు. దమ్మపేట గిరిజన గురుకుల ప్రతిభ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జేఈఈ మెయిన్ 2025 ఫలితాలలో భూక్యా గీతూకుమార్ 93.7 అత్యధిక శాతం, భూక్యా మహేష్ 77 శాతం అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఖమ్మం, భద్రాద్రి గురుకులాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. వీరికి టాప్ టెన్ లో ఉన్న ఎన్ఐటి, ట్రిపుల్ ఐటీ లలో సీట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. వీరితో పాటు మరో పదమూడు మంది అడ్వాన్స్ కోసం క్వాలిఫై అయ్యే అవకాశం ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, సబ్జెక్టు అధ్యాపకులకు సహకరించిన గురుకుల అధికారులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రామిక వర్గాల ప్రయోజనాలకోసం సిఐటియు కృషి



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

శ్రామిక వర్గాల ప్రయోజనాల కోసం సిఐటియు అనునిత్యం పనిచేస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ కళాశాలలోని కాంట్రాక్ట్ కార్మికులు 30 మంది సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వం ఏదైనా కార్మిక ఉద్యోగుల హక్కులను మరిచి పరిపాలన నిర్వహిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలతో పెరగని వేతనాలతో భద్రత లేని ఉద్యోగాలతో కార్మికులు సతమతం అవుతున్నారని అన్నారు. కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్ష, కార్యదర్శులుగా భూపతి, శ్రీనివాసరావు, పి నాగమణిలను, కోశాధికారిగా ఖరీమాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ రాష్ట్ర నాయకులు సలార్, రత్నం, సత్యవతి, సీత, సలీమ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి



*దమ్మపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు నూతనంగా నియమితులైన గ్రామ కమిటీలతో, ముఖ్య సభ్యులతో ఎమ్మెల్యే జారె సమీక్ష సమావేశం నిర్వహించి రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పంచాయితీ "ల ఎన్నికల సందడి

**ఆశావాహుల్లో మొదలైన హడావుడి**
**సర్వత్ర రిజర్వేషన్ల ప్రక్రియ పైనే**
**ఆసక్తి గెలుపు మాదే ధీమాలో అధికార**
**కాంగ్రెస్ సింగరేణి మండలం పై దృష్టి**
**సారించిన బి ఆర్ఎస్ వారం**
**వ్యవధిలోనే రెండు రోజులు**
**పర్యటించిన జిల్లా నేత**

*కారేపల్లి ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)*

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించే అవకాశం ఉందని వార్తలు వస్తున్న క్రమంలో సింగరేణి మండలం లోని గ్రామాల్లో పంచాయతీల ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఎన్నికల బరిలో పోటీ చేసే క్రమంలో ఆశావాహులు హడావుడి అధికమైంది. ప్రభుత్వం చేసిన ప్రకటనతో పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ఓవైపు ఇప్పటికే అధికారులు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల పునర్వ్యవస్థీకరణ చేపట్టి ముసాయిదా జాబితాను ప్రదర్శించి ప్రజాభిప్రాయాన్ని స్వీకరించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై సలహాలు, సూచనలు తీసుకుంటున్నారు. మరోవైపు వివిధ పార్టీలకు చెందిన ఆశావాహులు రిజర్వేషన్ల మార్పుపై ఉత్కంఠతగా ఎదురుచూస్తున్నారు. సింగరేణి మండలంలో 41 గ్రామ పంచాయతీలు 16 ఎంపీటీసీ స్థానాలు ఒక జడ్పీటిసి స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి




ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్లో గుర్తింపు మౌలిక వసతుల ఏర్పాటు నీరు విద్యుత్తు ఏర్పాట్ల పై గ్రామపంచాయతీలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గ్రామపంచాయతీలను నిర్వహించే క్రమంలో పోలింగ్ ప్రక్రియ లో భాగంగా ఎన్నికల సిబ్బంది నియామకాలకు గత నాలుగైదు రోజులుగా ఖమ్మంలో శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఇకపోతేఎన్నికల ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడంతో రిజర్వేషన్లు ఎలా ఉంటాయోనని లెక్కలు వేసుకుంటున్నారు. రిజర్వేషన్లపై ఆసక్తి..గత ప్రభుత్వం 2019లో చేసిన చట్టం ప్రకారం రిజర్వేషన్లు రెండు పర్యాయాలు కొనసాగాల్సి ఉంది. కొత్త మండలాలు ఏర్పాటు, ఎంపీటీసీ స్థానాల్లో మార్పులు జరగడంతో రిజర్వేషన్ల విధానం ఎలా ఉంటుందో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బీసీ గణన చేపట్టి నివేదిక వచ్చిన క్రమంలో 42 శాతం బీసీల రిజర్వేషన్ పెరిగే అవకాశం ఉందని అందుకే రిజర్వేషన్లు మారవచ్చని నేతలు అభిప్రాయపడుతున్నారు.

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామపంచాయతీ పైనే ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. పంచాయతీలలో ఎక్కడ పరిశీలించిన ఎన్నికలకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. బరిలో నిలిచే అభ్యర్థులు రిజర్వేషన్ అంశంపై నిరీక్షిస్తున్నారు. గ్రామపంచాయతీ రిజర్వేషన్ మారే అవకాశాలు ఉన్నాయని ప్రచార క్రమంలో పోటీకి తలపడే అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో మాత్రం స్తబ్దత నెలకొంది. అనేక పంచాయతీలు ఎంపీటీసీ స్థానాలు అధికార పార్టీకే వస్తాయని ధీమాలో నేతలు ఉన్నారు. ఇకపోతే వారం రోజుల వ్యవధిలో జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు తాత మధుసూదన్ సింగరేణి మండలంలో పర్యటించి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సవాన్ని నింపి స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావం పూరించారు కార్యకర్తలు నేతలను సమన్వయ పరుస్తూ గతంలో లాగా సింగరేణి మండలంలో టిఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం వచ్చే క్రమంలో ఎన్నికలకు సంసిద్ధులు కావాలని ఆదేశించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలుపుతూ నేటి ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని నేతలకు నిర్దేశించారు. ఇకపోతే వామపక్ష పార్టీల్లో ప్రధానంగా సిపిఎం పార్టీ ఊసిరికాయలపల్లి మాణిక్యారం విశ్వనాథపల్లి పంచాయతీల్లో పట్టు సాధించే క్రమంలో విస్తృతంగా పార్టీ నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే ఎన్నికల నోటిఫికేషన్ పైనే సర్వత్ర ఆసక్తి నెలకొంది. .

# ఈర్ష్య భావం విడనాడి ఐక్యతతో కలిసి ఉండాలి

*కారేపల్లి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)*

ఈర్ష భావం విడనాడి కులమత భేదం లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండాలని పాస్టర్ లాలు నాయక్ అన్నారు. సింగరేణి మండలం సూర్య తండా గ్రామంలో బుధవారం ప్రభు ఏసు ప్రార్థన మందిరం నందు సింగరేణి మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని వ్యవస్థాపకులు తన్నీరు పురుషోత్తమ చౌదరి కుసుమ ల అధ్యక్షతన జరగగా ముఖ్య ప్రసంగీకులు లాలూ నాయక్ మాట్లాడుతూ సేవకులు ఎలా ఉండాలి ఏ విధంగా వ్యవహరించాలి అనే అంశాలను వివరించారు. గ్రామాలకు వెళ్ళినప్పుడు వ్యవహారాన్నిచాల్సి న పద్ధతులను వివరించారు.



ప్రభువు యేసు ప్రతి వారిని కరుణ దయ ప్రేమతో ఆదరించాలని చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అందరి సుఖ సంతోషాల కోసం ప్రార్థనలు చేయాలన్నారు. మనం మనతోపాటు ఇతరులకు సహాయ సహకారాలు అందించాలని తెలిపిన ఏసు బోధనలు నేటి సమాజానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. దేవుడు ఏది చెప్పాడో అదే ప్రజలకు మనం తెలియజేయాలన్నారు. సంపద శాశ్వతం కాదు మనం చేసే మంచి పనులే ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రకన్వీనర్ మధుసూదన్ రావు మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ సెక్రెటరీ విలియం కేరి జాయింట్ సెక్రెటరీ జాన్ ప్రకాష్ ఫైనల్స్ మోజెస్ గౌరవ అధ్యక్షులు బాబురావు పాలరాజు లాజరస్ బాలకిషన్ భక్త సింగ్ జకరయ్య దానియేలు జయరాజ్ జాషువా కమలాకర్ ఆనందరావు సుదర్శన్ స్టీఫెన్ పాల్ పృథ్వి తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రీ పంపిణీ

*చండూరు,12ఫిబ్రవరి,(ప్రభాతవార్త):*

లయన్స్‌క్లబ్ చండూరు సేవావారి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట 320ఈ రీజియన్ 4ఆర్సి గుడుపూరి వెంకటేశ్వరరావు సహకారంతో జెడ్పీ హెచ్ఎస్ చండూరులో బుధవారం100మంది విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు, డిక్షనరీ స్కేలు పంపిణీ చేశారు. అదేవిదంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారిగడ్డ విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పిఎంజెఎఫ్ లయన్ మదన్ మోహన్‌రేపాల బహుకరించారు. ఈ సందర్భంగా మదన్‌మోహన్ రేపాల చేత యువత సాధికారత అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది గుడుపూరి వెంకటేశ్వరరావు,




మదన్‌మోహన్ రేపాలను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్సీ రీజియన్ చైర్‌పర్సన్ గడ్డం ప్రదీప్ కుమార్, లైన్స్‌క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ చండూరు సేవ సంగు జానయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో కార్యదర్శి లతీఫ్‌పాషా, ట్రెజరర్ వెంకటరెడ్డి, లవకుమార్, నాగరాజు, నెల్లూరి శ్రీనివాస్, జగదీష్, లయన్ పెద్దలు, పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్‌లు వాసంతి, రామలింగం, ఉపాధ్యాయులు మద్దోజు సుధీర్‌బాబు, బొమ్మరబోయిన చందు, తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*కారేపల్లి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)*



సింగరేణి మండలం వెంకటయ్య తండా గ్రామానికి చెందిన భూక్య విజయ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబానికి వెంకటయ్య తండా ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు 6000 రూపాయలు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తుందని అన్నారు. తమ వంతు సహకారం బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారుఈ కార్యక్రమం లో వెంకటయ్య తండా ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలాజీ,ప్రధాన కార్యదర్శి శంకర్,కోశాధికారి శ్రీనివాస్, బాణోత్ రవి మరియు అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి



*కొణిజర్ల ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త)*

:దేశంలో అత్యధిక విస్తీర్ణంలో ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మిర్చి సాగు అవుతున్న నేపథ్యంలో ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం కొణిజర్ల మండలం సింగారయపాలెం లో మిర్చి రైతులు గ్రామం లో మిర్చి కింటాకు రూ 25000 ధర నిర్ణయించి ప్రభుత్వం నా ఫెడ్, మార్క్ ఫెడ్ సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. గత సీజన్ ప్రారంభం లో మిర్చి కింటాకు ఇరవై మూడు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని అన్నారు. దేశం లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చి సాగు ఎక్కువ ఉందని అన్నారు , వైరస్, తెగుళ్ళు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని మరోవైపు సగం కి ధర పడిపోయి మిర్చి రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటాళ్ళ కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, మిద్దె రామారావు, వడ్డమూడి మధు, రాచ్చబంటి రామయ్య,కంకణాల వెంకట్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం నాయకుల అరెస్టు

*చండూరు,12ఫిబ్రవరి,(ప్రభాతవార్త):*

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైద్రాబాద్‌లో నిర్వహించే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న బిఆర్ఎస్ యువజన రాష్ట్ర కార్యదర్శి శిరంశెట్టి శ్రీధర్‌బాబు ,సంగు జానయ్యలను బుధవారం చండూరు పోలీసులు అరెస్టు చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో మున్నూరుకాపులను తక్కువ సంఖ్యలో చూపించినందుకు రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్నవారిని అరెస్టు చేయడం ఖడిస్తున్నామన్నారు.

# కిష్టారం ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్

*సత్తుపల్లి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)*

సత్తుపల్లి పట్టణంలోని కిష్టారం ఓసి లో ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని కొత్తగూడెంఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో కిష్టారం ఓసి మేనేజర్ బుడగం రామకృష్ణ కు బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ బుధవారం వినతిపత్రం అందించారు. అనంతరం తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ కిష్టారం ఓసికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యం 51 రోజుల ముందుగానే సాధించినందుకు ఉద్యోగులకు ఐఎన్టీయూసీ యూనియన్ తరపున అభినందనలు తెలియజేశారు. కిష్టారం ఓసిలో కంపెనీ మిషనరీ ప్రవేశపెట్టాలని , ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం



మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని , డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని , కన్వీన్స్ వెహికల్స్ ఏర్పాటు చేయాలని , యాక్టింగ్ చేసే ఉద్యోగులకు యాక్టింగ్ మాస్టర్ ఇవ్వాలని , నాణ్యమైన షూస్ , వర్కు కోట్లు , రేడియం జాకెట్స్ , వాటర్ బాటిల్స్ ఇప్పించాలని మరియు డి.ఎల్.ఆర్ ఉద్యోగులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని క్రాంతి కుమార్ కోరారు. కిష్టారం ఓసి మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి సందీప్ , ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కమిటీ నాయకులు అశ్వక్ , దొంతిమళ్ల శ్రీనివాస్ , గడల రాజశేఖర్ , అఫ్రోజ్ , నజీర్ , బొక్క శీను , యాకూబ్ , రామ్ సాగర్ , రాజశేఖర్ , శుక్రు , గుడిపల్లి శ్రీనివాస్ , బాజీ , హమీద్ , మేడిపల్లి శ్రీనివాస్ , అన్వర్ ముఖ్య నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ముగిసిన సత్తెమ్మ తల్లి జాతర ఉత్సవాలు

*సత్తుపల్లి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)*

సత్తుపల్లి మండలం కిష్టారం,జగన్నాధపురం గ్రామాల మధ్యలో వెంచేసియున్న శ్రీ మాతా స్వరూపిణి అయిన సత్తెమ్మ తల్లి తిరునాళ్ళ మహోత్సవ ఉత్సవాలు గత మూడు రోజులు పాటు దిగ్విజయంగా జరిగి బుధవారంతో ముగిశాయి. ఆఖరి రోజు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కు ఆలయ కమిటీ చైర్మన్ నరుకుల్లా అప్పారావు కమిటీ బాధ్యులు సాదరంగా స్వాగతం పలకగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారు ప్రజల్ని చల్లగా చూడాలని డాక్టరు మట్ట దయానందు ప్రార్థించారు . స్వామివారి సన్నిధికి కిష్టారం,చెరుకుపల్లి, జగన్నాధపురం,లంకపల్లి, అన్నపురెడ్డి పల్లి, యాతాల కుంట,తదితర





గ్రామాలను నుండి అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి పూజలు చేశారు. పై గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభించారు. ఈ జాతర ఉత్సవాల సందర్భంగాగుడి ఆవరణలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో గెలిచిన జట్టుకు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదగా బహుమతి ప్రధానం చేశారు..ఈ కార్యక్రమంలో సత్తెమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ నరుకుళ్ళ అప్పారావు,వైస్ చైర్మన్ గండ్ర శంకర్రావు,దేవస్థానం కమిటీ సభ్యులు,మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కొత్త యంత్రాలతో దుమ్ము, ధూళి ని నివారించండి...

### శైలో బంకర్ ను సందర్శించినసింగరేణి డైరెక్టర్

*సత్తుపల్లి ఫిబ్రవరి 12(ప్రభాత వార్త)*

మండల పరిధిలోని జే వి ఆర్ కిష్టారం ఓపెన్ కాస్ట్ గను లలో ఉత్పత్తి అయ్యే బొగ్గును రైల్వే వేగన్లలో లోడ్ చేసే సమయంలో వచ్చే దుమ్ము ధూళి నీ ప్రజల మీద పడకుండా కొత్త యంత్రాల సహాయంతో నివారించాలని సింగరేణి డైరెక్టర్ డి వెంకటేశ్వరరావు ( ఈఅండ్ ఎం )అధికారులకు సూచించారు. కిష్టారం సమీపంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శైలో బాంకర్ ప్రభావం మూలంగా దుమ్ము ధూళి బారిన పడిఇబ్బందులు పడుతున్నామని అంబేద్కర్ కాలనీ,బీసీ కాలనీ వాసులు, గత మూడు రోజుల నుంచి సైలో బంకర్ సమీపంలో టెంట్ వేసుకొని నిరాహారదీక్షను కొనసాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వరరావు



బుధవారం కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజుతో శైలో బంకర్ ను సందర్శించి పై విధంగా అధికారులకు ఆయన సూచనలు ఇచ్చారు. బొగ్గు లోడింగ్ చేసే సమయంలో దుమ్ము ధూళి పైకి లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కొత్తగా అధునాతనమైనటువంటి యంత్రాలను దుమ్ము దూళి నివారించేందుకు ఉపయోగించుకోవాలని డైరెక్టర్ వెంకటేశ్వరరావు అధికారులను కోరారు. బొగ్గు లోడింగ్ చేసే సమయంలో నీటి సహాయంతో తడుపుతూ దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వాతావరణ లో ఉన్న పొల్యూషన్ కాలుష్యంపై ఎన్విరాన్మెంట్ అధికారులతో వాతావరణ రీడింగ్ తనిఖీ చేశారు. కాలుష్యం నివారించేందుకుపర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచాలని, సైలో బంకర్ ప్రభావంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు డైరెక్టర్ వెంకటేశ్వరరావుసలహా ఇచ్చారు. ఆయన వెంట కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు, జనరల్ మేనేజర్( సి హెచ్ పి ఎస్) తిరుమలరావు జనరల్ మేనేజర్ సివిల్ సూర్యనారాయణ ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజుసివిల్ ఏజీఎం రామకృష్ణ జే వి ఆర్ ఓ సి ప్రాజెక్టు అధికారి ఎన్విఆర్ ప్రహ్లాదు డీజీఎం సిహెచ్ పిసోమశేఖర్, ఎన్విరాన్మెంటు, ఫారెస్ట్, సి హెచ్ పి సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## డి ఏవి స్కూల్లో దయానంద సరస్వతి జయంతి ఉత్సవాలు

*సత్తుపల్లి ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త)*



సత్తుపల్లి మండలం బి గంగారంలోని సాయిస్ఫూర్తి డి ఎవి స్కూల్ నందు శ్రీ స్వామి దయానంద సరస్వతి ద్విశతజయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తణుకు శేష సాయి శ్రీ మాట్లాడుతూ మహర్షి శ్రీ దయానంద సరస్వతి గొప్ప తత్వవేత్త, సామాజిక నాయకుడు, దురాచారాలను రూపుమాపటానికి ఆర్య సమాజంలో స్థాపించి, సమాజాన్ని జాగృతం చేసిన మహా మనిషి, వేదముల సారమును, మానవ మనస్తత్వములను, మానవుడు అనుసరించదగిన మార్గములను వివరించే సత్యార్థ ప్రకాష్ ను భారత జాతిని చైతన్య పరిచిన ఒక గొప్ప గురువు అని ఆమె అన్నారు . రీజనల్ ఆఫీసర్ శ్రీ జి.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ స్వామి దయానంద సరస్వతి స్వేచ్ఛా చైతన్య భారతాన్ని చూడాలని ఆయన కలలు కన్నారని విశ్వగురువుగా భారత్ నిలిపేందుకు యావత్ జీవితాన్ని ధారపోశారని, వారి ఆశయసాధనకు కృషిచేయాలని సందేశమిచ్చారు. సాయి స్ఫూర్తి హానరరీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి , సాయి స్ఫూర్తి కాలేజ్ చైర్మన్ శ్రీ దాసరి ప్రభాకర్ రెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీమతి బండి అన్విద శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష



*పెనుబల్లి, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త)*

పెనుబల్లి మండల స్థాయిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వియం. బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు. టి. శ్యామ్ జట్పీహెచ్ చింతగూడెం మొదటి స్థానం, సీహెచ్. వినయ్ జట్పీహెచ్ఎస్ చింతగూడెం రెండవ స్థానం, సీహెచ్. జోషిక జట్పీహెచ్ఎస్ వియం. బంజర్ మూడవ స్థానం దక్కించుకుని విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా వీరికి మండల విద్యాశాఖాధికారి షీల్డ్స్, మెరిట్ సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆర్. శ్రీనివాసరావు, పి. రమేష్, ఉపాధ్యాయులు ఎస్.కె. షకీలా, సంగా వెంకటేశ్వర్లరావు, హనుమంతు, ముత్తయ్య, వీరాస్వామి, యం. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫుల్‌వీల్స్ వాహనాలు రోడ్లపై రానీయకండి

### తల్లాడలో రోడ్లపై నీరు నిల్వకుండా చేయండి

*తల్లాడ, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త)*

తల్లాడ రింగ్‌రోడ్ సెంటర్లో నీరు నిల్వ లేకుండా చేయడంతో పాటు ఫుల్‌వీల్స్‌తో వాహనాలు రోడ్లపై తిరగనీయకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే బి. కొండలరావును ఆదేశించారు. బుధవారం ప్లాంట్‌ను ప్రారంభించేందుకు తల్లాడ రాగా రింగ్ రోడ్డు సమీపంలో నీరు రోడ్లపై నిల్వ ఉండగా సమీపంలోనే ట్రాక్టర్ ఫుల్‌వీల్స్‌తో తిరుగుతుండగా మంత్రి ఎమ్మెల్యేకు ఆదేశాలు జారీచేయగా ఎమ్మెల్యే నీళ్ళ విషయంపై ఎంపిడిఒతో మాట్లాడతానని చెప్పగా ఏం చేస్తావో నాకు తెలియదు.. నీరు నిల్వ ఉండకుండా చూడమని కోరగా సమీపంలో ఉన్న వారు ఘొల్లున నవ్వారు.

# జీళ్ళచెరువులో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కల్యాణం

**కూసుమంచి, ఫిబ్రవరి 12 ( ప్రభాతవార్త):**
కళ్యాణం.. కమనీయం..శ్రీనివాసుడి కళ్యాణం.. వైభోగం.. పద్మావతి సమేత శ్రీనివాసుడి కళ్యాణం కమనీయంగా జరిగింది. అభిజిత్ లగ్నం..దైవసుముహూర్తమున అర్చకుల అత్యంత వేదమంత్రోచ్ఛ ప్రవచనాలతో శ్రీ వెంకటేశ్వరుడి పరిణయం అత్యంత వైభోపితంగా జరిగింది. ఈ వేడుకను వేలాది మంది భక్తులు కనులారా తిలకించు పునితులయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు ప్రారంభించి, భక్త మహాశయులకు కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత వైభోపేతంగా జరిగిన ఈ కల్యాణ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కోరికలను తీర్చాలని వేడుకున్నారు. తమ మొక్కులను చెల్లించుకున్నారు.. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి, లక్ష్మినారాయణ, దేవాలయ మేనేజర్ జగన్ మోహన్ రావు, జూనియర్ అసిస్టెంట్ మురళీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు.. తెలంగాణలోని చిన్న తిరుపతిగా పేరుగాంచిన కూసుమంచి మండలం జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 28 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవాలయ పాలకమండలి, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గడిచిన ఐదు రోజుల నుంచి బ్రహ్మోత్సవాలు వేదమంత్రోత్సవం నడుమ కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహిస్తున్నారు. ఉదయం ఏడు గంటల నుండి 8 గంటల వరకు నిత్యహోమం, బలిహరణం ప్రామోదిక ఆరాగింపు, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, గోష్టి కార్యక్రమం జరిగింది. అనంతరం 10 గంటలకు అర్చకులు ఎదురుకోలు కార్యక్రమాన్ని భక్తిపార్వశంతో వేలాది భక్తుల నడుమ కొనసాగించారు. జానపద నృత్యం చేస్తూ ఎదుర్కోలు ఉత్సవాన్ని అర్చకులు



జరుపించారు. ఈ వేడుకను భక్తులు కనులారా తిలకించారు.వైభవంగా శ్రీవారి కల్యాణంశ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనముతో, శ్రీ పాంచరాత్ర ఆగమ ద్రావిడ వేద ప్రబంధ పారాయణాదులతో జీళ్ళచెరువు శ్రీనివాసుడి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అభిజిత్ లగ్నంలో దైవముహూర్తం మధ్యాహ్నం 12 గంటలకు పద్మావతి సమేత శ్రీనివాసుడి కళ్యాణ వేడుక అత్యంత వైభవంగా జరిపించారు. యాజ్ఞకులు వెలగలేటి రామానుజశార్యులు సహాయకులు చిలకమర్రి స్వామినాథ్, కిరణ్, వంశీ, రంగనాథ్, రంగ బాలాజీ వేధమంత్రోత్సవ నడుమ శ్రీవారి కల్యాణం జరిపించారు. ప్రధాన అర్చకులు చిలకమర్రి సీతారామానుజచార్యులు, అప్పలాచార్యులు, రాధాకృష్ణమాచార్యులు, జనార్ధన చార్యులు, వైభవంగా కళ్యాణ వేడుకలను జరిపించారు. వేలాదిమంది భక్తుల నడుమ సాగిన ఈ కళ్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పదుల సంఖ్యలో దంపతులు పీతలపై కూర్చొని స్వామివారికి పెళ్లి వేడుకను నిర్వహించారు. వేడుకలో హాజరైన ప్రముఖులు..జీళ్ళచెరువు గ్రామంలో జరిగిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత నాయకులు, ఖమ్మం క్యాంపు కార్యాల ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు హాజరయ్యారు. కల్యాణ వేడుకలో కూర్చొని పూజలు అనంతరం స్వామి



దర్శించుకున్నారు. దేవాలయ పాలక చైర్మన్ వెంకట లక్ష్మి, పాలక సభ్యులు రైతు గాని శేఖర్ బాలబోయిన శ్రీనివాస్, రామడుగు నాగేశ్వరరావు, గుమ్మడిల్లి వెంకన్న, బెల్లం రామారావు, కత్తి రాధమ్మ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అతిథిలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కేవలం నుంచి కూసుమంచి నేలకొండపల్లి మండల నాయకులు మాదాసు ఉపేందర్, సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, పెంద్ర అంజయ్య, కొండ శ్రీనివాసరావు, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరశురాం, కనతాల నాగయ్య, నెల్లూరు భద్రయ్య, శాఖమూరి రమేష్, అంబాల లింగయ్య, అయితగాని నాగేశ్వరరావు, అయితగాని రాంగోపాల్,ఐ. ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు.అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దయాకర్ రెడ్డి స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా జీళ్ళచెరువు గుట్టపై మహా అన్నదాన కార్యక్రమాన్ని నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన చెరువు సత్యనారాయణ రావు జ్ఞాపకార్థంగా వారి సతీమణి స్వర్ణ కుమారులు చెరువు సందీప్ రావు సాయి నిచ్చల దంపతులు ఏర్పాటు చేయగా ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాల ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అలాగే కూసుమంచి ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. వాహనాలు రాకపోవులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే దేవాలయ పాలకమండలి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

# అధికారపార్టీకి వత్తాసు పలుకుతున్న అధికారులు

**పేదలను మోసం చేస్తే చూస్తూ ఊరుకోం..**
**ఆరుగ్యారెంటీల పేరుతో అంతా మోసం..**
**స్థానిక నాయకుల పైరవీలతో అర్హులకు అన్యాయం**
**బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్రెడ్డి**

**కూసుమంచి, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)**
పాలేరు నియోజకవర్గం కూసుమంచి గ్రామంలో అసలైన అర్హులకు అన్యాయం జరుగుతుందని, ప్రతి పేదకు న్యాయం జరగకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్దమవుతామని జిల్లా నాయకుడు గుండా ఉపేందర్రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కూసుమంచిలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి సంవత్సర కాలంనుంచి ప్రజలను ఆరుగ్యారెంటీల పేరుతో మోసం చేస్తూనే ఉందని దుయ్యబట్టారు. గత నెల 20వతేదీన జరిగిన గ్రామసభలో పేదలందరికీ న్యాయం చేయాలని, అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందాలని బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తే అధికారులు అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడేమో స్థానిక నాయకుల వత్తిడికి అధికారులు తలొగ్గి అర్హత ఉన్నవారిని మరలా మోసం చేసేందుకు సిద్దం అవుతున్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇదే విషయంపై అధికారులకు వినతి పత్రం అందజేసినా చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో, అధికారులు యాప్ సాయంతో తప్పుల తడకలుగా సర్వే చేపట్టి ఆఖరుకు మరలా సర్వే చేసి లబ్ధిదారులను గుర్తిస్తామని బుకాయించి. అసలైన అర్హులను మూడవ లిస్టులో చేర్చడంపట్ల ఆయన అధికారుల అలసత్వంపై ఘాటుగా స్పందించారు.



ఇప్పటికైనా నిజమైన అర్హులకు లబ్ధిచేకూరేలా మరలా సర్వే చేసి, స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా జాబితా తయారు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# వైభవంగా మాఘ పూర్ణిమ అభిషేకములు, అర్చనలు

**మేళ్లచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**
స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో, శ్రీకోదండ రామాయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం మాఘ పూర్ణిమ సందర్భంగా హోమములు, అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, పల్లకీ సేవలు, దైవ నామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# మందకృష్ణ మాదిగను సన్మానించిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**
సామాజిక ఉద్యమ పోరాటాల విజయసారధి, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను బుధవారం హైదరాబాద్ లోని నివాసంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జాతీయ, జిల్లా, మండల నాయకులు కల్సి శాలువా కప్పి, పూలబొకేను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వర్గీకర్ణకు చట్టభద్దత సాధన కోసం కృషి చేసిన మంద కృష్ణమాదిగను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు, రాష్ట్ర నాయకుడు పగిడికత్తుల వీదయ్య, పగిడిపల్లి బాబు, వడ్లమూడి వెంకటేశ్వరరావు, కొలికపొంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధ్రువ నారాయణ్ మృతి పట్ల సంతాపం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**
సిపిఐఎంఎల్ మాస్లైన్ కేంద్ర కమిటి సభ్యుడు ధ్రువ నారాయణ్ ఆకస్మికంగా మృతి చెందడం పట్ల సిపిఐఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కమిటి సభ్యుడు పగిడికత్తుల రామదాసు, నేలకొండపల్లి మండల కమిటీ కార్యదర్శి చిర్రా భిక్షం తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ధ్రువ నారాయణ్ సిద్దాంతాలను, ఆశయాలను ముందుకు తీసుకుపోతామని వారు తెలిపారు.

# వరి నేరుగా విత్తడంపై రైతులకు అవగాహన



**కూసుమంచి, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త) :**
వరి పంట నేరుగా విత్తడంమూలాన రైతులకు చాలా ప్రయోజనాలు కలుగుతాయని వైరా కృషి విజ్ఞానకేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ కే రవికుమార్ అన్నారు. బుధవారం కూసుమంచి మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణితో కలిసి ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరిపంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వరి ముఖ్యమైన ఆహార పంట అని, ఇటీవల కాలంలో రుతుపవనాలు ఆలస్యంగా రావడం చేత వర్షాలు అనుకూల సమయంలో కురవక, నీటి లభ్యత లేకుండా నారు సరైన సమయంలో ఎదగక పోవడం, కొన్ని చోట్ల ముదిరిపోవడం జరుగుతుందన్నారు. అందువల్ల వర్షాకాలం పంటకు, యాసంగి పంటకు మధ్య కొంత దూరం ఉంటుందని అది అధిగమించాలంటే రైతులు వరిని నేరుగా విత్తే విధానం అవలంభించాలని కోరారు. ఇందువల్ల కూలీల భారం ఉండదని, పెట్టుబడి తగ్గించుకోవచ్చని తెలిపారు. సాంప్రదాయ పద్దతిలో వరి పండించినదానికంటే నేరుగా విత్తే విధానంతోనే ఖర్చులు తగ్గించుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా వారు వరిపొలాలను పరిశీలించారు. అక్కడక్కడ వరిపైరులో చీడపీడలు ఆశిస్తున్నట్లు గమనించినట్లు తెలిపారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలలో ఏఈవో కత్తుల రవీందర్, రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు వచ్చిన అవకాశాలకు అందిపుచ్చుకోవాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



<u>భద్రాచలం, ప్రభాతవార్త :</u>
నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకుల పై స్థాయి వరకు చదువుకొని ఇంటిపట్టునే ఉండి ఖాళీగా ఉండకుండా అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి పథకాలపై నిర్వహించిన కౌన్సిలింగ్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి యువతి, యువకులు చెడు భావాలను మనసులో నుండి తీసేసి మార్పు చెంది వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని ముందుకు పోతున్న దేశాలలో చైనా జపాన్ దక్షిణ కొరియా రాష్ట్రాలు ముందుకు పోతున్నాయని, ప్రపంచ దేశాలకు పోటీపడి మనం కూడా ముందుకు పోవాలని, పీజీ, బీటెక్, చేసిన యువతీ, యువకులు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించుకొని వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తూ జీవనోపాధి కల్పించుకుంటున్నారని త్వరలో మన రాష్ట్రంలో ఉన్న యువతీ, యువకుల కొరకు స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఈ పోటీ ప్రపంచంలో సాధించాలంటే ఎంతో శ్రమించాలని, అందుకు ప్రతి ఒక్కరు ఐటీడీఏ భవిత సెల్లు ద్వారా నిర్వహించే వివిధ రకాల వృత్తి శిక్షణలో తర్ఫీదు పొంది శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొంది ఆర్థిక వెసులు బాటు కల్పించుకోవాలని ఆయన అన్నారు. వివిధ కోర్సులలో చేరడానికి కౌన్సిలింగ్కు వచ్చిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవకాశం కల్పిస్తామని దానిని సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పొందాలని ఆయన అన్నారు. ఈ జాబ్ మేళాకు 80 మంది గిరిజన యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని వారిలో 39 మంది వారి విద్యార్హతను బట్టి ప్రైవేట్ కంపెనీలకు సెలెక్ట్ అయ్యారని, 13 మంది వివిధ రకాల శిక్షణలు బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, కంప్యూటర్ శిక్షణ కొరకు ఎంపికయ్యారని, అలాగే మెడిప్లస్ కంపెనీకి 14 మంది, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్ సంస్థకు 9 మంది, శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఆరుగురు, ఓపి సెక్యూరిటీ గార్డులకు పదిమందిని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. వీరికి శిక్షణానంతరం ప్రైవేటు కంపెనీలలో నెలకు రూ.12వేల నుండి రూ.18 వేల వేతనం వచ్చేలా ప్రైవేటుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, మిగతా కోర్సులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి కల్పించుకోవడానికి వెసులుబాటు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ కంపెనీలనుండి జగన్, ఉపేందర్, పీటర్, మణికాంత్, ఐటీసీ సంస్థ నుంచి అనూష, శ్రీనివాస్ అంజయ్య భవిత సెల్ సిబ్బంది మణికుమారి, సమ్మయ్య, దినేష్ మరియు కౌన్సిలింగ్కు వచ్చిన గిరిజన యువతి యువకులు పాల్గొన్నారు.

## కన్మనూర్ మొక్కలను అధికారికంగా విక్రయించాం

**దారిమళ్ళాయనే ప్రచారం అవాస్తవం**

**ఎండి ముందస్తు అనుమతులున్నాయి**

**ఆయిల్ఫెడ్ జీఎం సుధాకరరెడ్డి**

<u>భద్రాద్రికొత్తగూడెం-ప్రభాతవార్త ప్రతినిధి</u>
నారాయణ్పేట్ జిల్లా కన్మనూర్ నర్సరీనుంచి పామాయిల్ మొక్కలు మాయమయ్యాయని జరుగుతున్న ప్రచారాన్ని జీఎం సుధాకరరెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. ఈ అంశంమీద అనేక అనుమానాలు వస్తున్నాయనే దానిపై ప్రభాతవార్త బుధవారం అందించిన కథనం నేపథ్యంలో రిజాయిండర్ విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా వాల్యూ ఆయిల్కంపెనీ వారి అబ్యర్థన మేరకు 30వేల సీడ్లింగ్స్ని అధికారికంగా విక్రయించామని, ఇందుకు వర్క్ఆర్డర్ నెంబర్ (ఎల్ఆర్నెంబర్:ఓపిడి/ఓపిడి/సర్క్యులర్/517/ఎఎస్పిటి/2022-2023) తేదీ: 25.11.2024ద్వారా ఒక్కో మొక్కని రూ.175కి ఇచ్చామని జీఎం వివరించారు. టిఎస్ ఆయిల్ఫెడ్ లిఖితపూర్వక ఆదేశానుసారం కన్మనూర్ నర్సరీ ఇంచార్జి 25.11.2024 నుంచి 11.02.2025 తేదీల మధ్యన మొత్తం 27460 మొక్కలను పైన సూచించిన కంపెనీకి అందించారని ఆయన పేర్కొన్నారు. నిర్వాహణాలోపంతోనే తొలి నాటి కాంట్రాక్టర్ ని తొలగించాం తప్ప మరోటి కాదని రెడ్డి వివరించారు. కొత్త కాంట్రాక్టర్ నియామకం కూడా టెండర్ ప్రక్రియ ద్వారా మాత్రమే జరిగిందనే విషయాన్ని నొక్కిచెప్పారు. కాబట్టి మొక్కల మాయమనే ప్రచారం పూర్తి అవాస్తవమని ఆయన పునరుద్ఘటించారు. ఐతే మేం ఈవార్తని ప్రచురించే సందర్భంలో వివరణకోసం అక ౨డి నర్సరీ ఇంచార్జిని ఫోన్ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా ఆమె లిఫ్ట్ చేసిఉంటే, సెకెండ్ వెర్షన్కూడా వార్తతో పాటే ఇచ్చిఉండేవాళ్ళం.

# స్థానిక సంస్థల సమరం వాయిదా

**ఉమ్మడి జిల్లాలో 449 గ్రామ పంచాయితీలకు**

**బిసిలకు రిజర్వేషన్లు దక్కనుంది**

**220 ఎంపిటిసి స్థానాలు, 18 జెడ్పిటిసి**

**స్థానాలు ఖరారు అయ్యే అవకాశం**




<u>ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:</u>
స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి జిల్లాలో సన్నద్ధమైన రాజకీయ పక్షాలకు బిసి రిజర్వేషన్ల మిగిలిపోయిన కులగణన సర్వే మళ్లీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వాడివేడి తగ్గినట్లయింది. ఈ ఎన్నికల్లో గత అసెంబ్లీ పార్లమెంట్ స్థానాల్లో ఉమ్మడి జిల్లాలో సిపిఐ పొత్తుతో ఏకపక్షంగా విజయ దుందుబి మోగించిన కాంగ్రెస్ ఈసారి జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే స్థాయిలో దూకుడుగా ఉంది. అలాగే ఎన్నికల్లో అధికార పక్షానికి గట్టిపోటినిచ్చి తన బలాన్ని నిరూపించుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధమైన తరుణంలో రాష్ట్ర ప్రభుత్వంతీసుకున్న నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నికలు నెల రోజుల పాటు వాయిదా పడనున్నాయి. గత 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసిలకు గ్రామ పంచాయితీల్లో 22.78శాతం, మండల పరిషత్లో ఎంపిటిసి స్థానాల్లో 18.77శాతం, జెడ్పిటిసి స్థానాల్లో 17.11శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించాయి. ఈ సారి ఏకంగా బీసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడంతో బిసి రిజర్వేషన్ల సీట్ల సంఖ్య అత్యధిక సంఖ్యలో పెరిగే అవకాశం ఉంది. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయితిలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 481 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. మొత్తం ఉమ్మడి జిల్లాలో కలిపి 1070 గ్రామ పంచాయితీలు ఉండగా 42శాతం రిజిర్వేషన్లు చొప్పున 441 స్థానాలు బిసి సామాజిక వర్గాలకు కేటాయించే అవకాశంఉంది. ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయితీలకు గాను బిసిలకు 247 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 481 గ్రామ పంచాయితీలకు గాను 202 పంచాయితీలు బిసిలకు రిజర్వేషన్లు ఏర్పడనున్నాయి. జిల్లాలో గ్రామ పంచాయితీల్లో బిసిలకు అత్యధిక స్థానాలు రిజర్వు కానున్నాయి. అలాగే ఎంపిటిసి స్థానాలు ఖమ్మం జిల్లాలో 288 ఉండగా 121 స్థానాలు బిసిలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 230 స్థానాలు ఉండగా 99స్థానాలను ఉమ్మడి జిల్లాలో 225 ఎంపిటిసి స్థానాలు బిసిలకు దక్కనున్నాయి. అలాగే జెడ్పిటిసి స్థానాల్లో ఖమ్మం జిల్లాలో 20 ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 ఉన్నాయి. వీటిల్లో కూడా బిసిలకు 43శాతం సీట్లు దక్కనున్నాయి. 18 జెడ్పిటిసి స్థానాలు బిసిలకు ఖరారు కానున్నాయి. స్థానిక సంస్థలకు పదవికాలం పూర్తయినప్పటికి బిసి రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో ఎన్నికలు నిలిచిపోయాయి. కులగణన కోసం ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో 96.1శాతం జనాభా నమోదు జరిగిందని ఇంకా 3.9శాతం కులగణన జరగలేదని నిర్ధారణ కావడం ప్రతి పక్షాలు ఆందోళన నిర్వహించడం ప్రభుత్వం తిరిగి ఈ నెల 16 నుంచి 28వ తేది వరకు మిగిలిపోయిన 3.9శాతం కులగణనను పూర్తి చేయాలని నిర్ణయించడంతో ఈ ఎన్నికలు వాయిదా పడ్డాయి. వాస్తవంగా జనాభా లెక్కలను పదేళ్ల ఒకసారి నిర్వహించాల్సి ఉండగా 2011 తర్వాత జనగణన జరగలేదు. దీంతో 2011 జనాభా లెక్కల ఆధారంగానే కులగణనను పూర్తి చేశారు. ఈ సారి జనరల్ స్థానాలు పడ్డడంతో పాటు బిసి, ఎస్సీ,ఎస్టీ,మహిళల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

# శ్రీశ్రీశ్రీ రేణక ఎల్లమ్మ దేవస్థానం నందు సమ్మక్క సారక్క మినీ జాతర మహోత్సవం



<u>ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త</u>
ఖమ్మం కాలవొడ్డు మున్నేరు ప్రాంతం లో గల శ్రీశ్రీశ్రీ రేణక ఎల్లమ్మ దేవస్థానం లో పూజారి ఉప్పి స్వామి చౌదరి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సమ్మక్క సారక్క మినీ జాతర మహోత్సవం కార్యక్రమాన్ని మాగ శుద్ధి పౌర్ణమి బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు . ఉదయం గద్దె శుద్ధి కార్యక్రమం , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం సమ్మక్క సారలమ్మ వారిని శివశక్తుల నృత్యాలతో , డివిజన్ ప్రజల ఆటపాటలతో , డిజె సౌండ్ , మేళతాలతో , అమ్మవారి పసుపు కుంకుమల తో అమ్మవారి ఆరు రాండవాలు అనగా కుండలు లను డివిజన్ అంత ఉరేగించుకుంటూ వచ్చి సమ్మక్క సారక్క అమ్మ వార్లను గద్దమీద ప్రతిష్ఠించారు . మేడారంలో ఏ విధంగా జరుగుతుందో అదే విధంగా ఈడ కూడా అంగరంగ వైభవంగా మినీ జాతర జరుగుతుందని భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తారని తెలిపారు .